తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 30 మార్చి 2025 | పేజీలు-20

## జిల్లా ట్రాన్స్పోర్ట్ మెంబర్‌గా సందూరి మల్లారెడ్డి





# పరాధీనంలో తెలంగాణ పల్లెలు

**తొగుట మార్చి 29 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ పల్లెలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తర్వాత దాని కొనసాగింపుగా 1980 తరువాత తెలంగాణలో నక్సలైట్ ఉద్యమంతో గ్రామాలలో ఉన్న భూస్వాములు, జాగీర్దారులు, దేశ్ ముకులు గ్రామాలను, భూములను వదిలి పట్టణాలకు వలస పోయిన తర్వాత ఆ గ్రామాల మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి రైతులు కొంతమంది పట్టాదారులుగా మారారు. ఇప్పుడు పేరు మార్పుతో (రియల్ ఎస్టేట్, మరియు ఫామ్ హౌస్ పేర్లతో ) మళ్లీ తెలంగాణ పల్లెలలో ఆనాటి వలసదారులే ఈనాడు రైతుల నుండి వందల ఎకరాలలో భూములు కొని ఫామ్ హౌస్ పేర్లతో నయా భూస్వామ్య విధానం కళ్ళ ముందే కనబడుతుంది. గతంలో అయితే భూస్వాములు ఆ గ్రామాల రైతులకు తెలిసేవారు కానీ ఇప్పటి ఫామ్ హౌస్ పట్టాదారులు ఆ గ్రామస్తులకు కనీసం పరిచయం కూడా ఉండరు అదేనేమో ఈ ఫామ్ హౌస్ కల్చర్? తెలంగాణ పల్లెల్లో 2005 సంవత్సరం వరకు ఆ గ్రామాలలో రైతుల అవసరాల కోసం భూములు అమ్ముకుంటే పక్కన ఉన్న రైతులు గ్రామస్తుల సమక్షంలో గ్రామపంచాయతీ దగ్గర ఆ భూమికి ధర నిర్ణయించి వాయిదాల పద్ధతిలో పంటల మీద ఆరు నెలలకు ఒక కిస్తీల రూపంలో కొన్నవారు అమ్మినవారికి డబ్బులు కట్టి సాదా బైనామా లేదా రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. కానీ ఇప్పుడు ఏ గ్రామంలో నైనా భూములను అమ్మితే ఆ పక్కకు ఉన్న రైతు కూడా తెలియకుండా అమ్మడమే రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

ఈ వ్యాపారంతో భూమిని రెండు రకాలుగా విభజించవచ్చు!

1) భూమిని నమ్ముకునేవారు (రైతులు) 2) భూమిని అమ్ముకునేవారు ( కొని,అమ్మేవారు వ్యాపారులు). ఈ రియల్ ఎస్టేట్ - మిగతా 2లో

## ఉగాది పండగ రోజున సన్న బియ్యం పంపిణీ



ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, పారదర్శకంగా అర్హుల ఎంపిక..

ఏప్రిల్ నెలలో రేషన్ కార్డుల పంపిణీ

రైతు భరోసా ద్వారా రైతులకు డబ్బులు.. ఇందిరా భరోసా మొదటి విడత నిధులు విడుదల

కొత్తపల్లి నుండి హుస్నాబాద్ కు నాలుగు లైన్ల రోడ్డు

హుస్నాబాద్ అభివృద్ధికి సహకరించాలి..రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరిని చేర్చాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం

ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై చర్చ

స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు

ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టే ఎందుకు ప్రత్యేక చర్యలు

పారదర్శకంగా విచారణ బాధితులకు న్యాయం అందించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు



## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరిని చేర్చాలి

**సంగారెడ్డి , మార్చ్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలందరిని చేర్చేలా కృషి చేయాలనీ, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం %ు% హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన %ు% దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (%ూజ/ూ ూూూ ూాష%) అమలు %ు% కేసుల పరిశీలన. కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ. అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనికీలు నిర్వహించాలని అన్నారు .ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత. నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవ్ రావు , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖేలేష్ రెడ్డి , జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఆర్డీఓలు ,డిస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## మిర్యాలగూడలో ఇఫ్తార్ హాజరయిన ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ :** ముస్లింల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ..పట్టణంలోని చిన్న మసీదులో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ కోటాలో జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలయేల కృషి చేస్తామన్నారు. వివిధ స్థాయి రాజకీయ సీట్ల కేటాయింపులో ముస్లింల కోటాను నూరు శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక మత పెద్దలు కోరిన వెంటనే అవంతిపురం, రైల్వే స్టేషన్ సమీపంలో ఈద్గాలకు స్థలాల కేటాయింపు జరిపినట్లు తెలిపారు. మసీదులలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కుల మతాలకతీతంగా మిర్యాలగూడ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వామ్యం కావాలని కోరారు.వారితో కలిసి మసీదులో ప్రార్థనలు జరిపారు.

## "పరాధీనంలో తెలంగాణ పల్లెలు"

-మొదటిపేజీ తరువాయి



వ్యాపార భూతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతుల భూములను దవానంల దహించి వేస్తుంది. పట్టణాలలో,నగరాలలోవిదేశాలలో డబ్బు ఉండి వ్యవసాయం అంటే తెలియని వారి చేతుల్లోకి తెలంగాణ వ్యవసాయ భూములు సగానికి పైగా వెళ్లిపోయాయి. ముఖ్యంగా హైదరాబాద్ కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల వ్యవసాయ భూములు సగం కంటే ఎక్కువగా ఆ గ్రామ రైతులు కానీ రైతుల చేతుల్లోకి వెళ్లిపోయాయి అంటే అతిశయోక్తి కాదు.

అందుకు ఉదాహరణ:- సిద్దిపేట జిల్లా,
వర్గల్ మండలం,
తునికి ఖల్సా గ్రామం. నేను ఈ గ్రామంలో ఏడు సంవత్సరాలుగా ఉంటూ పరిశీలించి, పరిశోధన చేసిన అంశాలు. ఈ గ్రామం నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు నుండి 20 కిలోమీటర్ల (హైదరాబాదు నుండి 50 కిలోమీటర్లు) దూరంలో ఉంది. రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ గ్రామం హెచ్.ఎం.డి.ఏ పరిధిలోకి వస్తుంది.

స్థూలంగా ఈ గ్రామ స్వరూపం. జనాభా ప్రస్తుతం సుమారు 4600, మొత్తం కుటుంబాలు 930,

ఈ గ్రామ రెవిన్యూ ప్రకారం భూమి విస్తీర్ణం సుమారు 4,192 ఎకరాలు, ఓటర్ల సంఖ్య 2400.

ఆ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 3300 ఎకరాలు.

ఆ గ్రామ రైతులు చేతిలో ఉన్న భూమి 1,113 ఎకరాల 33 గుంటలు. పట్టా భూమి 947 ఎకరాలు 33 గుంటలు ప్రభుత్వ భూమి 166 ఎకరాలు.

ఈ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం 2006 లో ఒక ఎకరా 35 వేల రూపాయల చొప్పున ప్రారంభమయింది. ఈ గ్రామ భూమి ఇతర ప్రాంతాలకు చెందిన వారి చేతులలో 1,203 ఎకరాలు ఉంది.

మిగతా భూమిలో గ్రామము,15 చెరువు కుంటలు, వాగు, అడవి, గుళ్ళు గోపురాలు, పాఠశాలలు, పార్కు, కరెంటు సబ్స్టేషన్ మొదలైనవి ఉన్నాయి.

ఈ గ్రామంలో ప్రస్తుతం భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమిలేని కుటుంబాల సంఖ్య 396.

1995 నుండి 2014 వరకు సుమారు రెండు దశాబ్దాల పాటు తెలంగాణలో విపరీతమైన కరువు ఏర్పడి ఆ వ్యవసాయం బతుకు పై భరోసానివ్వక ఇతర అవసరాలు మరియు కుటుంబ పోషణ భారంగా మారడంతో రైతులు భూములను "అడ్డికి పావుషేరు లెక్కన"అమ్ముకున్నారు. ఆ కరువు సమయంలో డబ్బులు ఉన్నవాళ్లు వ్యవసాయ భూములను ప్రాంతాలకతీతంగా కొనుగోలు చేశారు. ఈ గ్రామానికి రోడ్డుకు ఇరువైపులా ఇతర ప్రాంతాల వారు భూములను కొనేశారు. హైదరాబాదుకు అతిశమీపంలో ఉండడంతో 50% కంటే ఎక్కువ భూమి ఇతరుల చేతిలో ఉంది. ప్రస్తుతం ఇక్కడ ఒక ఎకరా ధర 2 కోట్ల వరకు ఉంది. గ్రామస్తులు కూడా ఇక్కడ ఇల్లు జాగ కొని ఇల్లు కట్టుకోవడానికి ధరలు అందుబాటులో లేవు. భూమి ఉన్న రైతులకు మాత్రం అమ్ముకుంటే ధర వస్తది అని ఒక భరోసా అయితే ఉంది.గ్రామాలు హైదరాబాదుకు దగ్గరగా ఉండడం వరమా? శాపమా? ఇక్కడ 150 ఎకరాలలో విత్తన పరిశోధన కేంద్రం ఉంది. అందులో ఈ గ్రామానికి చెందిన మహిళలు దాదాపుగా 100 మంది పనిచేస్తారు. మిగతా భూములలో చుట్టూ కాంపౌండ్ వాల్స్ పెట్టి ఇందులో సోలార్ పవర్ ప్లాంట్, మామిడి తోటలు, నర్సరీలు, స్పిన్నింగ్ మిల్, ఫామ్ హౌస్ లు కట్టుకొని గ్రామస్తులకు కూడా పని దొరకదు.

## ఉగాది పండగ రోజున తెలంగాణ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ

**హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):**

ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా చౌక ధరల దుకాణంలో దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణం ఉంటుందని అందరూ పాల్గొనాలన్నారు. ప్రభుత్వం చాలా గొప్ప కార్యక్రమం ప్రారంభిస్తుందన్నారు. ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం చేరాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభం చేస్తారన్నారు. దేశంలోనే మొదటి సారి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు హుస్నాబాద్ లో ఉండి వాళ్ళు నివసిస్తున్న హైదరాబాద్ లో కూడా బియ్యం తీసుకోవచ్చు అన్నారు. శాసన సభలో ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకున్నం అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో ప్రారంభించుకునే కార్యక్రమాలు ఆమోదించుకున్నాం అన్నారు. 2024-25, 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామానికి పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్ లో 309 పోలింగ్ స్టేషన్ లు 160 కి పైగా గ్రామాలు ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెలలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ జరుగుతుందన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు డబ్బులు వేయడం జరుగుతుందని, ఇందిరా భరోసా నిధులు మొదటి విడత పూర్తయ్యాయన్నారు. ఉగాది రోజు వెయ్యి కి పైగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గ్రామాల్లో జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు, ఆర్డీవో లు, పంచాయతీ సెక్రటరీ లతో గ్రామాల సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా నీళ్ళ కొరత ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చాం అని తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న గ్రామ కార్యదర్శి ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకరావాలని తెలిపారు.

సమస్య పరిష్కారం కాకపోతే నా దృష్టికి తీసుకురండి. తరువాత నిరసనలు చెప్పుకోండి అన్నారు.

సీసీ రోడ్లు, ఈజీఎస్, పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి ద్వారా చేస్తున్నాం అన్నారు. కరీంనగర్ హుస్నాబాద్ నాలుగు లైన్ల రోడ్డు కు టెండర్ అయిందన్నారు. మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి, లైబ్రరీ వచ్చిన స్థలాలు ఉండేలా ఏర్పాటు చేశాం అన్నారు. 75 సంవత్సరాల ప్రభుత్వ స్కూల్ ఉత్సవాల్లో పాల్గొన్నప్పుడు పలు సమస్యలు తీసుకొచ్చారని వాటన్నిటినీ పరిష్కారం చేస్తున్నాం అన్నారు.

డిసెంబర్ 4న పెద్దపల్లి సిఎం సభలో శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజి ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

100 రోజుల్లో శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి మంజూరు అయిందన్నారు. దీనిని మహా సముద్రం గండి వద్ద స్థల సేకరణ చేశాం, లేవలింగ్ చేస్తున్నాం,

స్టాఫ్ కి కూడా ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ కి స్థల సేకరణ చేయడం జరిగిందని అందరూ సహకరిస్తున్నారు వారికి ధన్యవాదాలు తెలిపారు. 9 సంవత్సరాల క్రితం అక్కన్నపేట మండలం ఏర్పడిందని అక్కన్నపేట లో కోటిన్నర రూపాయలతో మండల కార్యాలయ భవనానికి మంజూరు అయ్యాయన్నారు.

హుస్నాబాద్ టౌన్ లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఎక్కడ కూడా ఇళ్లలోకి వర్షపు నీరు రాకుండా చూడాలని అదేశించాం ఆదిశగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..హుస్నాబాద్ జంక్షన్ లో ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ విగ్రహం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఫిష్ మార్కెట్ దగ్గర జంక్షన్ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఎల్లమ్మ చెరువు నుండి రామవరం వరకు డబుల్ రోడ్డు అభివృద్ధి చేస్తున్నాం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం అన్నారు.

ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అరేపల్లి, పొట్లపల్లి, కొత్త చెరువు, నాగారం చౌరస్తా వద్ద జంక్షన్ అభివృద్ధి చేస్తున్నాం, రింగ్ రోడ్డు ఇతర అభివృద్ధి వేగంగా చేస్తాం అన్నారు.

ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అన్నారు. గౌరవెల్లి లో నీళ్ళు నింపడంతో పాటు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందన్నారు. కాలువలకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా చేశారు. 10 ఏళ్లుగా గత మంత్రి ఎందుకు తెచ్చుకోలేదని ప్రశ్నించారు. మెడికల్ కాలేజి లాస్ట్ లో తెచ్చారని, మెడికల్ కాలేజి కోసం నేను దీక్ష చేసి తెచ్చా అన్నారు. శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ లా కాలేజి తెచ్చా, కరీంనగర్ లో లా కాలేజి, హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కాలేజి మంజూరు అయిందన్నారు. 10 సంవత్సరాల క్రితమే ఇంజనీరింగ్ కాలేజి స్టార్ట్ అయ్యేది మీ నిర్లక్ష్యం వల్లే ఆలస్యం అయిందన్నారు. హుస్నాబాద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో లేదా అని ప్రశ్నించారు. అక్కన్నపేట మండలంలో ఉన్న గ్రామాలు హుస్నాబాద్ మండలంలో గతంలో ఉన్న మాదిరి రావడానికి ప్రాసేస్ నడుస్తుందన్నారు.

# సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గిరిజన నాయకులు

మెదక్ (ప్రజాజ్యోతి )



తెలంగాణ అసెంబ్లీలో శుక్రవారం బంజారాలకు గోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చుటకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు గిరిజన నాయకులు వర్షం వ్యక్తం చేశారు.శనివారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు గిరిజన నాయకులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సభ్యులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించినందుకు గాను రాష్ట్రంలోని బంజారా సోదరులు అంతా తమరికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ప్రత్యేక చోరువతో గిరిజన తాండలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అశోక్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి గోపాల్ నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు రాజాసింగ్, మెదక్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, రమేష్ నాయక్ బాలు నాయక్ గణేష్ నాయక్, రఘునాయక్, ప్రేమ్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి పటిష్ట చర్యలు:కలెక్టర్ నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

**– రాత్రి వేళలో వైద్యశాఖ పనితీరు ఆదర్శనీయం**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యానికి పేదలకు అతి చేరువలో ఉంటు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున 1 నుండి3 గంటల ప్రాంతంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగం ఇన్ పేషెంట్ వార్డ్, ఔషధాలను నిల్వ ఉంచిన డ్రగ్ స్టోర్ విభాగాలను పరిశీలించారు.మెదక్ జిల్లాలో వైద్య ప్రమాణాలు 24 గంటలు వైద్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని, సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు, వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు.రాత్రివేళ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆవంచ గ్రామానికి చెందిన మహిళా పురిటి నొప్పులతో రావడం జరిగిందని, తక్షణమే ఆసుపత్రి సిబ్బంది స్పందించి సాధారణ కాన్పు చేసి తల్లి బిడ్డను సురక్షితంగా ఉంచడం హర్షనీయమని కొనియాడారు. రాష్ట్రంలోనే మెదక్ జిల్లా వైద్య సేవలను మొదటి స్థానంలో నిలబెట్టడానికి వైద్యశాఖలో అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయని కలెక్టర్ తెలియపరిచారు.కలెక్టర్ వెంట వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఉన్నారు.

## నల్లవాగు గురుకులం పాఠశాల విద్యార్థి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

సిర్గాపూర్ మార్చి 29(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో శంకరంపేట్ మండలం చీలపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ అనే విద్యార్థి ఆకస్మిక మరణ వార్త విన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పింది వాస్తవమో కాదు అని నిఖిల్ యొక్క తరగతి మిత్రులను కూడా ఎమ్మెల్యే పిలిచి నిఖిల్ తరగతి క్లాస్ రూమ్ లో మరియు ఆటలు ఆడే సమయంలో తన యొక్క ఆరోగ్యం ఎలా ఉంటుందని నిఖిల్ యొక్క మిత్రులకు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. దానికి వారి మిత్రులు క్లాస్ రూమ్ లో మాత్రం నిఖిల్ యాక్టివ్ గా, ఆరోగ్యంగా ఉండేవారని వారి మిత్రులు ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సిర్గాపూర్ మండల వైద్యాధికారి నిర్లక్ష్యం ఉంది అని ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా డి.ఎం.హెచ్.వో గాయత్రి దేవికి ఫోన్ చేసి గురుకులలో మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, స్థానిక వైద్యాధికారులు ప్రతి నెల పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని, ఇలాంటి సంఘటన ఇంకెప్పుడు పునరావృతం కవద్దని డి.ఎం.హెచ్.వో కు, పాఠశాల ప్రిన్సిపాల్ కు ఎమ్మెల్యే సూచించారు. మరియు నిఖిల్ కుటుంబానికి మా ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బోజీరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యాదవ్ రెడ్డి మాజీ సర్పంచ్, రమేష్ చౌహాన్, కాంగ్రెస్ నాయకులు, దేవదాస్, జైరాజ్, శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్, మరియు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకి విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ప్రజలందరూ సంతోషంగా ఉండాలి.

**– బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్.**

వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చి 29.



మండల ప్రజలకు వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ఆయన కోరుకుంటున్నాను అన్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. పల్లెలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిల్లాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆయన కోరారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

**– తహశీల్దార్ వెంకటేష్**



బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి

సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహశీల్దార్ వెంకటేష్ అన్నారు.బషీరాబాద్ మండలంలో ఇస్మాల్పూర్ గ్రామంలో శనివారం రోజు సివిల్స్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో తహశీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతినెల 29వ తారీకు ఒక్కొక్క గ్రామంలో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టి పి సి సి అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్



బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ శనివారం రోజు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ నిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటకు కట్టుబడి 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించి చట్టబద్ధంగా బిసి బిల్లును ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన తెలంగాణ ప్రభుత్వంనికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి బడుగు బలహీన వర్గాల ప్రజలంతా రుణపడి ఉంటారని ఎస్సీ ఎస్టీ బీసీలఎన్నో ఏళ్ల కలను నెరవేర్చిన సందర్భంగా టిపిసిసిమహేష్ కుమార్ కుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు

## స్పందించినగ్రామపంచాయతీ అధికారులు అందుబాటులోకి తాగునీరు తేవడం హర్షనీయం

యాలాల్ మార్చి 29 ప్రజాజ్యోతి



వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో అంగనూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలకు చల్లటి తాగు నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రంలో పట్టించు కోకపోవడంతో తాగునీరు లేక ఖాళీగా దర్శనమిచ్చిన వైనం దీంతో ప్రజాజ్యోతి వచ్చిన కథనానికి స్పందించి తాగునీటిని అందు బాటులోకి తీసుకొచ్చారు వాహనదారులు ప్రజలు అర్షం వ్యక్తం చేస్తున్నారు

## ప్రమాదవశాత్తూ కరెంటు షాక్.. వ్యక్తి మృతి



జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )

విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి చెందిన ఘటన జహీరాబాద్ మండలంలో జరిగింది. వివరాలు.. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని డా.ఉషా కిరణ్ ఫాంహౌస్ వద్ద శనివారం ఉదయం కరెంటు వైర్లు తెగిపడి అసద్గంజ్ గ్రామానికి చెందిన నరసింహ రెడ్డి (43)పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లిజిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**– బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి )

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందంగాను, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తుల తూగాలని అభిలాషించారు.

# నల్లవాగు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి

**– ఎనిమిది రోజులైనా జ్వరంతో బాధపడితే కనీసం పట్టించుకోని ప్రిన్సిపాల్..**

**– విద్యార్థి మృతి చెందడంతో అందుబాటులో లేని ప్రిన్సిపాల్...**

**– మా అబ్బాయికి కారణం ప్రిన్సిపాల్ ఏ కారణం అని తల్లిదండ్రుల ఆరోపణ..**



సిర్గాపూర్ మార్చి 29(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) గురుకుల పాఠశాలలో పెద్ద శంకరంపేట మండలం చిలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ కుమార్ 9 వ తరగతి చదువుతున్నాడు. వారం రోజుల నుంచి జ్వరం రావడంతో ఎవరు పట్టించుకోకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. రెండు రోజుల క్రితం తల్లిదండ్రులు గురుకుల పాఠశాల నుంచి నారాయణ్ ఖేడ్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పరిస్థితి విషమించడంతో సంగారెడ్డి నుంచి హైదరాబాద్ ఆసుపత్రి తీసుకెళ్లారు. దార నిఖిల్ కుమార్ (13) శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ ఆసుపత్రిలో ఆకస్మాత్తుగా మృతి చెందాడు. ఆస్పత్రి నుంచి మృత దేహాన్ని శనివారం తీసుకొని గురుకుల పాఠశాలకు తీసుకురాగా పోచపూర్ సమీపంలో పోలీసులు శవాన్ని అడ్డుకున్నారు. హైదరాబాదు నుంచి వచ్చిన ప్రిన్సిపాల్ తిరుపతయ్య ను పోలీస్ స్టేషన్లో ఉంచారు. తల్లితండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మా కుమారుడు ఆరోగ్యంగానే ఉండేవాడని గురుకుల పాఠశాలలో వారం రోజులుగా మా కుమారునికి జ్వరం వచ్చిన మాకు సమాచారం ఇవ్వలేదని, ఆసుపత్రికి తీసుకు పోలేదని, వారం రోజుల నుండి అన్నం నీళ్లు తినకుండా పండుకొని ఉన్నాడని కనీసం స్కూల్ టీచర్, వార్డును, ప్రిన్సిపాల్ కన్నెత్తి చూడలేదన్నారు. విద్యార్థి పరిస్థితి వవిషమించడంతో ఇంటికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారన్నారు. మాకు చెప్పడంతో హడావుడిన తీసుకెళ్ళాం, మా అబ్బాయికి ఏమైందని టీచర్ అలాగే ప్రిన్సిపాల్ లేడు ఉపాధ్యాయులకు అడుగుదామంటే మమ్మల్ని స్కూల్ నుంచి బయటకు గేంటేసినంత పని చేశారని విద్యార్థి తండ్రి దార సుధాకర్, తల్లి పూలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మా అబ్బాయి మరణానికి పూర్తి కారణం ప్రిన్సిపాల్ తిరుపతయ్య పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. ఆయన నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని, మా అబ్బాయికి వారం రోజుల నుంచి కనీసం హాస్పిటల్ కి కూడా తీసుకెళ్లలేదని తల్లితండ్రులు కన్నీరు మున్నిరయ్యారు. ఆయన హెల్త్ సూపర్వైజర్ హాస్పిటల్ కు తీసుకెళ్లి ఉంటే మా కొడుకు బతికేవాడని అన్నారు. గతంలో కూడా ప్రిన్సిపాల్ తిరుపతయ్య పై అనేక ఆరోపణలు ఉన్నాయని, విద్యార్థులను, పేరెంట్స్ని, టీచర్లను అందరిని తన నోటికి ఏది వస్తే అది తిట్టి కులం పేరుతో దూసిస్తాడని విద్యార్థులు తెలిపారు. ఈయన నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే అందోల్, సింగూర్ రామక్కపేట్ అనేక స్కూల్ నాలుగు మార్లు ప్రిన్సిపాల్ సస్పెండ్ అయినా తీరు మారలేదన్నారు. స్కూల్లో ఎప్పుడు అందుబాటులో ఉండడు గాని, విద్యార్థులతోనే బీర్లు – విస్కీ తెప్పించుకుని క్వాటర్స్లోనే తప్ప తాగి పడుకుంటాడని నల్లవాగు గ్రామస్తులే చాలా సార్లు మందలించిన ఆయనలో మార్పు రాలేదన్నారు. స్కూల్లో టెస్ట్ బుక్–ఇతర మెటీరియల్ హెడ్ ఆఫీస్ వాళ్లకు తెలియకుండా అక్కడ ఉన్నా ఒక సీనియర్ ఉద్యోగితో కలిసి అమ్ముతున్నాడని, తోటి విద్యార్థులు వాపోయారు. ఇలా చెప్పుకుంటూ పొతే ఈయన ప్రిన్సిపాల్ బాగోతం చాలా ఉందని వారు వాపోయారు. ఏమైనా అంటే నాకు హెడ్ ఆఫీస్లో చాలా మంది తెలుసు నన్ను ఎవడు ఏం పీకలేడని అక్కడున్న టీచర్స్ దగ్గర బెదిరించుకుంటూ మాట్లాడుతాడని ఉపాధ్యాయులు కూడా వాపోయారు. విద్యార్థులకు రావాల్సిన కాస్మెమెటిక్స్ చికెన్, మటన్ ఎగ్స్ కూడా సరిగా పెట్టకుండా దొబ్బి తింటాడని విద్యార్థులు ఇతనిపై కంప్లైట్ చేశారు. విద్యార్థులకు అందుబాటులో ఉండని నోటికి ఏదీ వస్తే అది మాట్లాడే ఆహంకారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని ఎన్నో మార్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పిన పట్టించుకోలేదన్నారు. తండ్రి దార సుధాకర్ కాళ్లు విరిగిపోవడంతో వికలాంగుడుగా ఉన్నారు. పూలమ్మ కూలి పని చేసి బతుకుతున్నారు, కూతురు శృతి ఉన్నారు. నిరుపేద కుటుంబం ఒక ఎకరం భూమి కూడ లేని పరిస్థితి రెక్క ఆడితేనే డొక్కాడని బ్రతుకులు ఒక్కగాని ఒక్క కొడుకు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి, మాదిగ దండోరా అధ్యక్షులు అలిగే జీవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ కార్యదర్శి ఆనంద్, సిర్గాపూర్ మాజీ ఎంపీటీసీ సంజీవ్ పాటిల్, మాజీ సర్పంచ్ రవీందర్ పాటిల్, కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి,నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జిల్లా ట్రాన్స్పోర్ట్ మెంబర్ గా సందూరి మల్లారెడ్డి.

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

మండల పరిధిలోని కోరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందూరి మల్లారెడ్డి ని జిల్లా ట్రాన్స్పోర్ట్ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియమించారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు మంత్రి దామోదర రాజనర్సింహకు మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల సీనియర్ నాయకులు సందూరి మల్లారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్, జోగిపేట్ ఏఎంసీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సుధాకర్, మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణు



వర్ధన్ రెడ్డి, ఆకులపల్లి పాపయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ మజర్, రాజు గౌడ్, భక్తుల కిషోర్, చంద్రమోహన్ రెడ్డి,అంజయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుసంగమేశ్వర్గౌడ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్:

పట్టణంలోని శనివారం హష్మీ మజీద్లో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలు విరమింపజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల మధ్య సామరస్యం, ఐక్యతకు పెంపొందించడానికి ఇంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాస బకాసురుని తెలియజేశారు.వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ కోఆప్షన్స్ సభ్యులు నవాబ్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ఉబెద్, అబ్బు పటేల్, చింటు నరేష్, సలీం,నాథక్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.

**- కులం పేరుతో దూషించిన వారి పై చట్టపరమైన చర్యలు..**
**- కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**




వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 29

కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వెల్దుర్తి మండలం తహసిల్దార్ కృష్ణ అన్నారు. మండలంలోని శేరీల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం ఎస్ఐ రాజు మాట్లాడుతూ కులం పేరుతో దూషించిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని కులాలు మతాలు సమానంగా కలిసిమెలిసి ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ తో పాటు ఎస్సై రాజు, పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థి నిఖిల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**- నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.**



నారాయణ ఖేడ్:

నల్లవాగు గురుకుల పాఠశాల చెందిన విద్యార్థి నిఖిల్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో శంకరంపేట్ మండలం చీలపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ అనే విద్యార్థి ఆకస్మిక మరణ వార్త విన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. హుటాహుటిన పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పింది వాస్తవమో కాదు అని నిఖిల్ యొక్క తరగతి మిత్రులను కూడా ఎమ్మెల్యే పిలిచి నిఖిల్ తరగతి క్లాస్ రూమ్‌లో మరియు ఆటలు ఆడే సమయంలో తన యొక్క ఆరోగ్యం ఎలా ఉంటుంది అని నిఖిల్ యొక్క మిత్రులకు అడిగి తెలుసుకున్నారు. దానికి వారి మిత్రులు క్లాస్ రూమ్‌లో మాత్రం నిఖిల్ యాక్టివ్‌గా మరియు ఆరోగ్యంగా ఉండేవారని మిత్రులు ఎమ్మెల్యేకి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సిర్గాపూర్ మండల వైద్యాధికారి నిర్లక్ష్యం ఉంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో మేడం ఫోన్ చేసి గురుకులలో మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక వైద్యాధికారులు ప్రతి నెల పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని మరియు ఇలాంటి సంఘటన ఇంకెప్పుడు పునరావృతం కవద్దని మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కి సూచించారు. మరియు నిఖిల్ కుటుంబానికి మా ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోజీరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, దేవదాస్, జైరాజ్, శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్, మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం శాసనసభ్యులు సంజీవరెడ్డి.





నారాయణఖేడ్:

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకోసం పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల విజయ పాల కేంద్రం దగ్గర శనివారం తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (విజయ పాలు) పాడి రైతుల సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు సంజీవ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి టీజీ డీడిసిఎఫ్ లిమిటెడ్ ఛైర్మెన్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మరియు మన రాష్ట్రంలో గతంలో కన్న ఇప్పుడు పాల ఉత్పత్తి మరియు పాల యొక్క వినియోగం ఎంతగానో పెరిగిందన్నారు, గత కొన్ని నెలలుగా పాడి రైతులకు పాల బకాయిలు విజయ డైరీ చెల్లించేది ఉంటే స్వయంగా నేనే గుత్తా అమిత్ రెడ్డి ని ఫోన్ చేసి మా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని విజయ డైరీ పాడి రైతులకు కొన్ని నెలలుగా బకాయిలు చెల్లించాలని అడగగా వెంటనే స్పందించి బకాయిలను చెల్లించారని దీనికి గాను వారికి మా ప్రాంత పాడి రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు రుణాలను ఇచ్చి వారి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా రాజీవ్ యువవికాస్ ద్వారా డైరీ పార్లర్‌లను గానీ పాల ఉత్పత్తి కేంద్రాలను కూడా ఈ పథకం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గత కొన్ని నెలల పాల పెండింగ్ బిల్లులను కూడా ముఖ్యమంత్రిని అడగగానే అప్పటికప్పుడు బిల్లులను చెల్లించారు పాడి రైతులకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. తదనం తరం పాడి రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కి మరియు చైర్మన్ విన్నవించగా వారూ ఇరువూరు సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, విజయ డైరీ పాల కేంద్రం ఖేడ్ అధ్యక్షులు జీవన్,బోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, నరసింహ రెడ్డి సీడీసీ మాజీ చైర్మెన్, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,సర్ధార్ నాయక్,మచ్చేందర్ రెడ్డి, అశోక్, దుర్గయ్య, మరియు పాడి రైతులు, ఖేడ్ నియోజకవర్గ వివిధ గ్రామాల విజయ డైరీ సంఘం సభ్యులు,మరియు తదితరులు పాల్గొన్నారు .

## వెల్దుర్తి మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కోదండ కృష్ణ గౌడ్.**



వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చి 29

తెలుగు నూతన సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోదండ కృష్ణ గౌడ్ వెల్దుర్తి మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో పండగ జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ శుభకృత్ నామ సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని, అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**- జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం ( శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం) సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందంగాను, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలం తా ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాల తోను తులతూగాలని ఆకాంక్షించారు.

## భక్తులతో కిటకిటలాడిన శనీశ్వరాలయం




జహీరాబాద్,మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )

శాసన పరిధిలోని ఝరాసంఘం మండలం ఏడకులపల్లి గ్రామ శివారులో వెలిసినటువంటి శనీశ్వర శనిగాటు వద్ద శనివారం అమావాస్య రావడంతో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తెల్లవారుజామున నుంచి ప్రత్యేక క్యూ లైన్లు మరియు అన్నదానం చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. శనీశ్వరుని ఆలయా నికి మన తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.

## శనీశ్వర ఆలయంలో మంత్రి దామోదర్ ప్రత్యేక పూజలు

జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )



నియోజకవర్గం లో శని అమావాస్య సందర్భంగా ఝరా సంగం మండలం బర్దిపూర్ లోని శనీశ్వర ఆలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శనీశ్వర విగ్రహానికి తైలాభి షేకాలను చేశారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామని 1008 అవధూత గిరి మహారాజ్ ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై పోచయ్య

ప్రజా జ్యోతి రేగోడ్:




మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల ప్రజలందరికీ ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పండుగను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్సై పోచయ్య తెలిపారు.

## పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– తాసిల్దార్ మల్లయ్య**




అల్లాదుర్గం మార్చి 29 (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. కుల వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తహశీల్దార్ పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరణప్ప, పంచాయతీ కార్యదర్శి స్వరూప, పోలీస్ సిబ్బంది సికిందర్, నాయకులు, ప్రభు, చెన్నప్ప, మల్లయ్య, వీరప్ప, చంద్రయ్య, సిద్ధి రాములు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత తహశీల్దార్ శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పెద్ద శంకరంపేట తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బురుగుపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలని ఆయన ప్రజలను కోరారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ. సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, దళిత సంఘాల నాయకులు ప్రభు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రిన్సిపాల్ ని వార్డెన్ హెల్త్ అసిస్టెంట్ ని వెంటనే సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్

నారాయణఖేడ్

నియోజకవర్గం నల్ల గురుకులం విద్యార్థి మరణపట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు విద్యార్థి నిర్లక్ష్యం పట్ల వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ హెల్త్ అసిస్టెంట్ని నిర్లక్ష్యం పడనాన్ని తీవ్రంగా ఏఎస్ఎఫ్ఐగా ఖండించడం జరిగింది ఇప్పటికైనా నల్ల గురుకులం బాగుపడాలంటే అక్కడున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు స్పందించకపోతే చలో గురు కులాన్ని చేపడతామని హెచ్చరించారు ఇప్పటికైనా చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు ఉద్యోగం కల్పించాలని వారికి ఎక్స్ 50 లక్షలు ఇవ్వాలని వారింట్లో ఉద్యోగం కల్పించాలని ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసు కోవాలని ఏఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్ లింగం గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 29,



కౌడిపల్లి మండలం బురుగడ్డ గ్రామంలో సంవత్సర క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి అతని కాలునీ తొలగించడంతో కాశ బోయిన వెంకటేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ తరపున ఒక లక్ష రూపాయల చెక్కుని అందించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల శ్రావణ్ ముప్పై వేయిలు,రైలాపూర్ గ్రామానికి చెందిన దత్తోజు రామలింగం, 54 వేల రూపాయల సదాశివ పల్లి గ్రామానికి చెందిన రవిశంకర్ గౌడ్కి, 18 వేల రూపాయలు చెక్కును అందించారు. అనంతరం మాట్లాడుతూ. కౌడిపల్లి మండలానికి సంబం ధించి గ్రామాలలో ఎలాంటి సమస్యలు నా దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసలే ఎండాకాలం కావడంతో రైతులకు నీటి కొరత ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు అని అన్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వ్యవసాయ బోర్లలో నీళ్లు ఇంకిపోయాయి రైతులకు పంట నష్టం కూడా జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి దీన్ని ముందుగానే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కార్యకర్తలకు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకులు పోల నవీన్, సందీప్, సంగప్ప, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం, బుజరంపేట మాజీ సర్పంచ్ నాయికోటి రాజు, కుకట్లపల్లి మాజీ సర్పంచ్ కాంతారావు, తోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రంజాన్ పండుగ శుభాకాంక్షలు మాజీ సర్పంచ్ కొండకల్ మల్లయ్య

మోమిన్ పేట్ మార్చి 29( ప్రజా జ్యోతి ):

నూతన తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని శనివారం ఉగాది రంజాన్ పండుగ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరుగు తుందని మాజీ సర్పంచి కొండకల్ మల్లయ్య అన్నారు శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రంజాన్ పండుగను గ్రామంలో ప్రజలు అందరూ కలసి మెలసి నిర్వహించాలని ఆయన అన్నారు గ్రామంలో ప్రజలు ఐక్యమత్యంతో మెలగాలని సూచించారు హిందూ ముస్లిం అంతా ఒకటే అందరము సమానమే అందరం కలిసి పండుగ చేసుకోవడం గ్రామంలో మన ఆనవాతి అందరమూ సుఖశాం తులతో జరుపుకోవాలని ఉగాది పండుగ రోజు షడ్రుచులను తీపి పొగరు శేష కారము ఉప్పు పులుపు అనుచరుచులను పచ్చడగా తయారు చేస్తారు దానిని ఆరగిస్తే శరీరంలో ఉన్న అనారోగ్యాలు దూరం అవుతా యని నేటి నమ్మకం కాబట్టి కొత్త చింతపండు మామిడికాయలు బెల్లము వాటితో తయారుచేస్తారు ఉగాది పండుగ రోజు పంచాంగ శ్రవణం వినిపిస్తారు రాబోయే వానకాలని పంటల అభివృద్ధికి ముందు సూచనగా ఉగాది పండుగ రంజాన్ పండుగ సంతోషంగా కులమత వేదాలు ఐకమత్యంతో మండలంలో అన్ని గ్రామాల్లో సంతోషంగా పండుగలు జరుపు కోవాలని మాజీ సర్పంచ్ కొండకల్ మల్లయ్య గ్రామంలో ప్రజలందరూ మోమిన్ పెట్ మండల ప్రతి గ్రామంలో ఈ రెండు పండుగలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అందరికీ గ్రామ ప్రజలు తదితరులు పండగ శు భాకాంక్షలు తెలపండి ముస్లింలకు హిందువులకు ఆయన కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.



## ఉగాది మరియు రంజాన్ పర్వదిన సంబరాలు

( నంగునూరు) ప్రజా జ్యోతి




ప్రాథమిక పాఠశాల నర్మెటలో ఉగాది పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని ముందస్తుగా పాఠశాలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ నగందుల మనీష్ కుమార్ గారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదా యాలను కొనసాగించాలని ఉగాది విశిష్టతను విద్యార్థులకు తెలియ జేశారు. అనంతరం ఉగాది పచ్చడిని పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ముందస్తు రంజాన్ పర్వదిన సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఏకైక ముస్లిం విద్యార్థిని హురియా ఇరామ్ కు రంజాన్ కానుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసిన్ సుల్తానా ,ఎండి హర్షద్ , బి .యాదగిరి, జె. సునీత, జి. లలిత పాల్గొన్నారు.

# తండ్రి కలను నెరవేర్చిన తనయ డాక్టర్ పట్టా అందుకున్న శ్వేత

**– పేద పిల్లలకు చదువే ఆయుధం కావాలి**

**తొగుట మార్చ్ 29 (ప్రజా జ్యోతి ):**

తండ్రి తమ పిల్లల గురుంచి ఎన్నో కలలు కంటారు.. వాటి సాకారం కోసం సర్వస్వం దారపోస్తుంటారు... తన బిడ్డ డాక్టర్ కావాలని ఓ తండ్రి ఎన్నో కలలు కన్నాడు.. బిడ్డ కోసం ఎంతో శ్రమించాడు.. తండ్రి శ్రమకు తగ్గట్టుగా కుమార్తె కూడా అహర్నిశలు శ్రమించింది. తండ్రి ఆకస్మాత్తుగా దూరమైనా తండ్రి కన్న కలల సాకారం కోసం కృషి చేసింది. తండ్రి లేని లోటును తల్లి అన్ని తానై నెరవేర్చింది. శనివారం ఆ కుమార్తె డాక్టర్ పూర్తి చేసి పట్టా అందుకుంది. తండ్రికి అంకితమిచ్చింది. తొగుట మండలం వెంకట్రావ్ పేటకు చెందిన పోతరాజు యాదగిరి దంపతులది పేద కుటుంబం. తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ కూలీ పనులతో కుటుంబాన్ని పోషించేవారు. తన కూతురు డాక్టర్ కావాలన్న లక్ష్యంతో ఉన్నత చదువులు చదివించారు. గత మూడు నాలుగు ఏళ్ల తండ్రి యాదగిరి ఆకాల మరణం చెందారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన చదువు మాత్రం మానలేదు. కూతురు చదువు తల్లిపై పడగా తల్లి ధైర్యంతో ఎంబిబిఎస్ చదివించింది. యాదగిరి మృతి చెందినప్పటి నుంచి హైదరాబాదులో ఉంటున్నారు. అక్కడ కూలీ




పనులు చేస్తూ కూతురును బాగా చదివించింది. నాలుగేళ్ల ఎంబిబిఎస్ పూర్తి కావడం వల్ల శుక్రవారం మమత అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్ వారు డాక్టర్ పట్టాను శ్వేతకు అందించారు. డాక్టర్ పట్టా అందుకోవడం వల్ల ఆ కుటుంబం సంతోషంలో మునిగితేలింది. ఇలాంటి స్ఫూర్తి అందరూ తీసుకోవాలి..శ్వేత పేదరికం సాకుగా పెట్టుకొని వెనక్కి తగ్గడం అంటే అది మన బలహీనతే.. ఆర్థిక సమానత్వం రావాలి అంటే.. కష్టపడి ముందుకు సాగాల్సిందే.. చదువును మించిన భవిష్యత్ లేనే లేదు. పేదలకు తనవంతు వైద్య సేవలు అందిస్తాను.

# కుప్పలు కుప్పలుగా ఐదు వేల కోళ్లు మృతి

**జగదేవపూర్:మార్చి 29 (ప్రజాజ్యోతి)**

ఎండ ప్రభావమో..లేదా బర్డ్ ఫ్లూ వల్లనో తెలియదు కానీ పౌల్ట్రీ కోళ్లు పది రోజులుగా కుప్పలు కుప్పలుగా మృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ నిర్వహకులు నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన గంద్ర నరేందర్ పౌల్ట్రీ పరిశ్రమతో కొన్నేళ్లుగా ఉపాధి పొందుతున్నారు. తనకున్న ఆరువేల పౌల్ట్రీ ఫాంలో కోళ్లు పెంచుతూ వస్తున్నారు. కాగా ఇటీవల దేశ, రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ ఫ్లూ వైరస్ కోళ్లు అక్కడక్కడ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా కంపెనీల నిర్వహకులు బర్డ్ ఫ్లూ వైరస్ వల్ల కాదని, చికెన్ అందరూ తినవచ్చని పట్టణాలలో చికెన్ మేళాలు నిర్వహించి బర్డ్ ఫ్లూ భయంపై అవగాహన కల్పించారు. అయినప్పటికీ చికెన్ కొనుగోలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. పౌల్ట్రీ నిర్వహకులు నరేందర్ పెంచిన కోళ్లు ప్రస్తుతం రెండు కిలోల వరకు రావడం, గత పది రోజులుగా వందలకొద్దీ కోళ్లు మృత్యువాత పడడం వల్ల పౌల్ట్రీ రైతు నరేందర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన




కోళ్లను తమ పొలంలోనే గుంత తీసీ పాతి పెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఐదు వేల వరకు మృతి చెందాయని తమ గోడును వెల్లబుచ్చారు. సుమారు లక్షకు పైగా నష్టం జరిగిందని తమతో పాటు నష్టం జరిగిన పౌల్ట్రీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ వల్లే మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్ధిపేట (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లిం మైనారిటీలు గుర్తించబడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి జరిగింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మొన్న మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్లు కాంగ్రెస్ నాయకులు ఎక్కడ కూడా కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదని అన్నారు. ఓట్లు కావాల్సి వచ్చినప్పుడు




టిఆర్ఎస్ నాయకులు ఓట్ల రాజకీయం చేస్తారని అన్నారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పరిపాలన లో ముస్లింలను అనిచి వేశారని అన్నారు. ముస్లింలకు ఎలాంటి పదవు లు ఇవ్వకుండా ముస్లిం అభివృద్ధిని అడ్డుకున్నారు అని అన్నారు. కొందరు బీఆర్ఎస్‌కు చెందిన మైనార్టీ నాయకులు బానిస బతుకులుగా బతుకుతున్నారని అన్నారు. పవిత్ర రంజాన్ నెలలో ఇఫ్తార్ విందుపై అవమానించేలా మాట్లాడిన మీరు అసలు ముస్లిం నాయకులేనా అని అన్నారు. ఇఫ్తార్ విందుపై ఎగతాళి చేస్తే ఆ అల్లాహ్ కూడా మిమ్మల్ని క్షమించడు అని అన్నారు. దేశంలో ముస్లింలను ఫస్ట్ గా గుర్తించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇది వాస్తవం కాదా అని అన్నారు. మతం ముసుగులో వచ్చిన బిజెపికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నదని అలాంటి పార్టీలో ఉంటూ ముస్లిం అభివృద్ధిపై మాట్లాడడం సిగ్గుగా ఉంది అని అన్నారు. ఇఫ్తార్ విందుకు ఎవరైనా రావచ్చు అని ముస్లిం గా మీకు తెలియదా అని ఇఫ్తార్ విందుకు రావద్దు అని మేము ఎక్కడ చెప్పలేదు అని అన్నారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మెప్పు పొందేందుకు బీఆర్ఎస్ ముస్లిం నాయకులు ఇతర పార్టీలపై బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారు అని అన్నారు. మీ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. ఇఫ్తార్ విందుకు గత 10 సంవత్సరా లలో ఇఫ్తార్ విందుకు కలెక్టర్లు ముఖ్యమంత్రి వచ్చాడా అని అన్నారు. ఇప్పటికైనా విమర్శించడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే ఊరుకో బోము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయాజుద్దీన్ ఎన్ ఎస్ యు ఐ డిస్టిక్ అధ్యక్షులు అస్మత్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ అజ్మత్ అలీ పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**అల్లాదుర్గం మార్చి 29 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండలంలోని బహిరన్ దిబ్బ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శనివారం పరామర్శించారు. మండల పరిధిలోని బహిరం దిబ్బ గ్రామానికి చెందిన కడుగొని బాలయ్య కుమారుడు బీరప్ప ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు నాయకులు సంగప్ప. నాగిశెట్టి. బసవరాజ్. సలీం. బాగయ్య తదితరులు ఉన్నారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**– బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు**

**అల్లాదుర్గం మార్చి 29 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండల ప్రజలకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు తెలుగు సంవత్స రాది ఉగాది పండుగ శు భాకాం క్షలు తెలుపు తున్నట్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు తెలి పారు. ఉగాదిని పురస్కరించు కుని మాట్లాడుతూ నూతన ఉగాది పండుగ ప్రజలకు సుఖసంతోషాలు, ఇవ్వాలని ఆకాంక్షించారు.



## అలిరాజ్ పేటలో పౌరహక్కుల దినోత్సవం



**జగదేవపూర్: మార్చి 29 (ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండలంలో అలిరాజ్ పేట గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహశీల్దారు రఘు వీరారెడ్డి, ఏఎస్ఐ రమణారెడ్డిలు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో కుల, మత బేధాలు లేకుండా మనుషులంతా ఒకటిగా ఉండాలని, ఎవరి పట్ల వివక్ష చూపోద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**చేర్యాల(ప్రజాజ్యోతి):**

చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికైన ఆరేళ్ల విరమల్లయ్య, తాటికొండ ప్రణీత్ గార్లను సీపీఎం నాయకులు కలిసి శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతు చేర్యాల కోర్టు అభివృద్ధికి, పెద ప్రజలకు, బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, శెట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,బద్దిపడిగె క్రిష్ణరెడ్డి,అలెటి యాదగిరి, దాసరి ప్రశాంత్, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన సుంచు బాలమల్లు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి శనివారం చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు పదహారు వేల ఆరు వందల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన బాల మల్లు కుటుంబానికీ దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని యూత్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో నందకుమార్, జగన్, పెద్దంకుల నాగరాజు, గాజులపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది పండుగ వేడుకలు

**రాయపోలు మార్చి 29 ప్రజాజ్యోతి**



కోనాయిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు ప్రధానోపాధ్యాయురాలు మేహరాజ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు తెలుగుదనము ఉట్టిపడేలా ఉగాది సంబరాలు నిర్వహించారు. జీవితంలో కష్టాల, సుఖాలు మరియు బాధలు ఉంటాయని ఈ ఉగాది మీ జీవితంలో సుఖ సంతోషాలు మరియు సంపద, ఆరోగ్యం ఆయుష్షు అందివ్వడానికి ఉగాది పండుగ జరుపుకుంటారని ఉగాది విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయురాలు సుకన్య తదితరులున్నారు.

## రాయపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ

- గంజాయి సైబర్ నేరగల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- గుర్రాల సూపర్ వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేస్తాం



**రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి**

రాయపోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, రికార్డులను పరిశీలించడం జరిగిందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. శనివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐకి సూచించారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి .ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు. ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం, సాయంత్రం విసిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తుల పై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీమణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కుట్టు మిషన్‌లు పంపిణీ



**హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని ముస్లిం సోదరీమణులకు శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీకు ప్రభుత్వం ఇస్తున్న ఈ కుట్టు మిషన్లు మీ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలి అన్నారు. ప్రభుత్వం ఇస్తుంది కదా అని అవసరం లేకున్న తీసుకొని దానిని వృదా చేయవద్దన్నారు. మీ కుటుంబా ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి ఉపాధి కల్పనలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంతమందికైన కుట్టు మిషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్‌కు అందరికీ అందేలా చూడాలన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50వేల రూపాయల నుండి 4 లక్షల వరకు ఈ పథకం లబ్ది పొందవచ్చన్నారు. 50వేల రుణం తీసుకున్న వారు పూర్తిగా మాఫీ ఉంటుందని 4 లక్షల రుణం తీసుకున్న వారికి 70 శాతం మాఫీ జరిగే అవకాశం ఉందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు ఉపయోగపడుతుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజవర్గ ప్రజలకు రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాం అన్నారు. నేను మీ శాసన సభ్యుడిని మీకు అండగా ఉంటా అన్నారు. హుస్నాబాద్ ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నాం, ప్రైవేట్ లో చికిత్స తీసుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ అందిస్తున్నాం అని తెలిపారు. రంజాన్ నెల కాలంలో నెల రోజుల పాటు మీరంతా దీక్షలు చేశారని అందరికీ దేవుడి దయ వల్ల అంత మంచి జరగాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## షాదుల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి

**రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండల కేంద్రంలోని రెండు రోజుల క్రితం అప్పుల బాధతో పురుగుల మందు తాగి మహ్మద్ షాదుల్లా మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు రాయపోల్ మండలం బిజెపి పార్టీ తరపున జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి , మెదక్ బిజినెస్ ఏరియా టెలికం బోర్డు మెంబర్ కమ్మర శ్రీనివాస్, రాయపోల్ మాజీ సర్పంచ్ డాక్టర్ స్వామి ,ఉప సర్పంచ్ అందిపురం రాజు గౌడ్ ,పార్టీ నాయకులు సుఖేందర్ రెడ్డి ,పుట్ట కరుణాకర్, బ్యాగరి స్వామి తదితరులు షాదుల్లా కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అలాగే ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు , దృష్టికి తీసుకోవడం జరిగింది మన ఎంపీ రఘునందన్ రావు షాదుల యొక్క పిల్లలకు వారి చదువుల కోసం మరియు భార్యకు ఉద్యోగం వారి చెల్లెలకు పెళ్లికి ఏదో రకంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారని రవీందర్ రెడ్డి అన్నారు.

## రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి.

దౌల్తాబాద్. రాయపోల్ పోలీస్ స్టేషన్లను శనివారం జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సుచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం



విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, మరియు ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు అభినందనలు తెలియజేసిన సిపిఐ బృందం

**-హుస్నాబాద్ ను మరింత అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం**

**-సీపీఐ జిల్లా కార్యదర్శి మన పవన్**

హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శనివారం హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేపించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ తోపాటు సిపిఐ బృందం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కు అనేక అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేస్తున్నారని, మంత్రి హయాంలో హుస్నాబాద్ నియోజకవర్గమును రాష్ట్ర స్థాయి అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో ఉంచుతారని నమ్మకం ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలు సమస్యల పైన వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గాను నిధులు మంజూరు చేపించాలని



కోరగా మంత్రి స్పందిస్తూ జిల్లాలో మరిన్ని విద్యాసంస్థలు తేవడానికి కృషి చేస్తానని, అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని, భవిష్యత్తులో హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయిస్తానని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ నాయకులు యెడల వనేశ్, కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, ముంజ గోపి, సుదర్శన చారి, మంద శ్రీనివాస్, హరిఫ్, పిల్లి రజిని, బోనగిరి శంకర్, ఎల్లయ్య, విజయ్, ఎంకన్న తదితరులు ఉన్నారు.

## అంగడి కిష్టపూర్ గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

**-భద్రాచల రామయ్యకు మా తలంబ్రాలు మా అదృష్టమన్నారు.**

**-రామకోటి రామరాజు సేవలు అమోఘం అన్న బల్లి శ్రీనివాస్**

రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి




భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా శనివారం నాడు మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామానికి తలంబ్రాలు, కళాశాలు తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారిని స్వాగతం పలికారు. అనంతరం శివాలయం వద్ద భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు.ఈ సందర్బంగా శివాలయం అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న నిర్వీరామ ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని మా గ్రామానికి రెండోసారి తలంబ్రాలు తీసుకురావడం అదృష్టం అన్నారు. భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, నారెడ్డి వెంకట్ రెడ్డి, మైపాల్, అర్చకులు వెంకట్ నర్సింహా శర్మ, వీరేశం, భక్తులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చని తోరణం

రాయపోల్ మార్చి 29 ప్రజా జ్యోతి



ఉరుకులు పరుగులు కాంక్రీట్ జంగల్ ఉక్కపోతలు మనుషుల మధ్య దూరం అడుగులలోపే మనసుల మధ్య దూరం వేలమైళ్ళు పండగంటే సందడి లేదు పచ్చటాకుల జాడ లేదు మనిషితనం మచ్చుకైన లేదు అన్ని లిపిస్టిక్ పెదాలపై విరబూసిన ప్లాస్టిక్ నవ్వులే ఇప్పుడు పల్లె అంటే ఒక గతం జ్ఞాపకాల దొంతర పొరలు పొరలు తొలగిస్తే తప్ప మనాదిలో మట్టి జ్ఞాపకాలు యాదికి రావు పల్లెకు పండుగ అంటే పచ్చదనమే పచ్చదనమే పల్లెధనం వేప పువ్వుల నవ్వులు లేత మామిళ్ళ సవ్వడులు విరగకాసిన చింతచెట్ల చిరునవ్వులు కలగలసి కాలాన్ని కొత్త తోవ్వల్లో కోటి ఆశలతో తోలుకపోతాయి బల్లిపాతరలు పట్టిన ఇల్లు కొత్త తోరణాలతో అలంకరించుకుంటయి నిన్నటిని వదిలి రేపటి మీది ఆశలతో మరో వసంతంలోకి ఉగాది ఉషస్సుతో కొత్త తోరణాలతో ఆకు పచ్చని తోరణం సాక్షిగా అలుపెరుగని పయనం సాగాలని

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పట్టణంలోని కెసిఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు వెళ్లేలా ప్రార్థనలు చేయాలని కోరారు. ఇఫ్తార్ విందులో భాగంగా స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముస్లిం సోదరులకు వడ్డించి అక్కడే భోజనం చేశారు. నెల రోజులుగా ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,మార్చ్ 29 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నిన్న మధ్యాహ్నం అనారోగ్యంతో సేవకుల మధు మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరమార్శించి మృతుడి తల్లి అలివేల కు 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , మాజీ కో ఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు,చెన్నయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు**




**కల్వకుర్తి, మార్చ్ 29 (ప్రజా జ్యోతి):**

సిపిఎం పార్టీ కల్వకుర్తి ఏరియా కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో ముఖ్య కార్యకర్తలతో జరిగినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్తం పర్వతాలు హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు పంట సాగు కోసం ఇప్పటికీ రెండు సార్లు ఇవ్వాల్సిన టువంటి డబ్బులు కనీసం మూడు ఎకరాల లోపు రైతులకు పూర్తిగా ఒకసారి కూడా అందలేదని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈసారి జిల్లా వ్యాప్తంగా పల్లి పంట దెబ్బతిని అదేవిధంగా మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక ఈరోజు బోర్లు అడుగంటిపోయి రైతులు ఆర్థికంగా అప్పుల పాలు అయ్యారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణం మాఫీ కాలేదని రైతు భరోసా సక్రమంగా అమలు చేయలేదని ప్రైవేటు అప్పులు తెచ్చి ఒక్కొక్కరు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టాల పాలయ్యారని అన్నారు రైతు భరోసా ఇచ్చి, 2 లక్షల వరకు రుణం చెప్పిన ప్రకారం పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పర్వతాలు డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు 2500 ,విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధాప్య పెన్షన్ 4000 వరకు పెంచుతామని చెప్పిన హామ నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే జిల్లా మొత్తం ఆందోళన కార్య క్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. ఆంజనేయులు జిల్లా నాయకులు పి. పరశురాములు జిల్లా నాయకులు సి.బాల్రెడ్డి కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు కిషోర్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాసులు ,రామకృష్ణ, సురేష్, జగన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని నిరుపేదలకు 3ఎకరాలు భూమి ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ యూనియన్ డిమాండ్



**-గత ప్రభుత్వంలో భూమి ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిరుపేదలకు సహాయం చేయాలి**

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) మార్చ్ 29:**

ఐజ మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు డిమాండ్లతో ర్యాలీ మరియు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది వేల నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కు తమ యొక్క డిమాండ్ల పత్రమును అందించిన అనంతరం గద్వాల జిల్లా వ్యవసాయ యూనియన్ మహిళ లావణ్య మాట్లాడుతూ,, భూములేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చి సహాయం చేయాలని వ్యవసాయ కూలీల పోరాటం దినం సందర్భంగా తెలపడం జరిగింది.ఐజ మండల చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన మహిళ కులీలు ఎదుర్కొంటున్న పలు సమసయలపై చర్చించడం జరిగింది. మహిళా చట్టాలు కాగితాలకు ఉపన్యాసాలకు పరిమితం చేయకుండా పటిష్టంగా నిబద్ధతతో అమలు చేసినప్పుడే మహిళా హక్కులు సాధ్యమవుతుంది మరియు ముఖ్యగా గ్రామీణ మహిళలకు ఆహార భద్ర తా,ఆరోగ్యా భద్రత పూరిస్థాయిలో సమకూరినప్పునాడే పై సమస్యలన్నీ పరిష్కారం అయితది అనడం జరిగింది,ఐజ మండలం తాహీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఇచ్చిన డిమాండ్ల పత్రంను చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో జి,నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి 54 మంది కూలీలు మరియు గ్రామీణ ఉపాధి పథకము ఏపీఓ లాలు నాయక్, మండల అభివృద్ధి అధికారి వెంకటయ్య,ఐజ మండల టివివియూ అధ్యక్షురాలు గోవిందమ్మ గ్రామ సంఘం లీడర్లు జయమ్మ,ప్రశాంతి రజిత, వివిధ గ్రామ సంఘాల సభ్యులు ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే మహిళ కూలీలు శివరాజు,ఏసన్న,ఉరుకుందచారి,మద్దిలేటి తదితరులు హాజరు కావడం జరిగింది.


## గ్రామాల రహదారులకు మరమత్తులు మెరుగు పడనున్న రవాణా సౌకర్యం

**- రూ. 11.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**- నిధుల మంజూరికి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ప్రత్యేక చొరవ**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):**

గ్రామీణ రహదారులకు మహర్ధశ పట్టనున్నది.అద్దంలాంటి రోడ్లతో కళకళలాడనున్నాయి. త్వరలో రవాణా, ప్రయాణ కష్టాలు తీరానున్నాయి. వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 11.44కోట్ల నిధులు మంజూరు చేసింది.ఇందుకు సంబంధించిన రహదారుల పనులు త్వరలో మొదలు కానున్నాయి.వనపర్తి నియోజక వర్గంలోని ఖిల్లా ఘణపురం నుంచి మహ్మద్దూస్సేన్ పల్లి గ్రామానికి రహదారి నిర్మాణానికి రూ.1కోటి మంజూరు చేసింది. ఆలాగే పెద్ద మందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి వయా గట్లఖానా పురం సోళీపురం వరకు రూ.2.51 కోట్లు,గోపాల్పేట మండలం ప్రధాన రోడ్డు నుంచి. వయా పొలికెపహాడ్ రోడ్డు వరకు రూ.1.51 కోట్లు మంజూరు, చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు రూ.92 లక్షలు చేయగా,రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. ఖిల్లా గణపురం ఆర్అండ్ బి రోడ్డు నుంచి వయా సోళీపూర్, ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్య పల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ.1.50 కోట్లు, ఖిల్లా ఘనపురం మండలం సూరాయ పల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలు మంజూరు చేసింది. వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ. 70 లక్షలు, వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ. 30 లక్షలు, గోపాల్పేట నాగర్కర్నూల్ వయా పోలికేపహాడ్ రోడ్డుకు రూ. 70 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి పనులు వెంటనే ప్రారంభమవు తాయని ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మరమత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడు తుందని ఎమ్మెల్యే వివరించారు. రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి. ఎనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి.సీతక్క, జిల్లా మంత్రి.జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు

**కల్వకుర్తి, మార్చ్ 29 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన మధు అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి 2006/2007 బ్యాచ్కు చెందిన తోటి మిత్రులందరు కలిసి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తక్షణమే 27 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమని వారి మరణం మాకు తీరని లోటని వారు తెలిపారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**– జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తా**

**– ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వం అందు బాటులో ఉంచిందని. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. జిల్లెల చిన్నారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగా రావుతో కలిసి ఆయన వార్డులలో గల పేషంట్లను పలకరించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకోని సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చిన్నా రెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో కావలసిన వసతుల గురించి సూపర్డెంట్ తో అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో గల క్యాంటీన్ లో ఆహార వంటకాలను పరిశీలించి నాణ్యత గల పౌష్టికాహారాని రోగుల కు అందించాలని సూచించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, అడ్వకేటర్ బాబా, గోపాల్ పేట్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, భాస్కర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ దందాకు అధికారులే వాత్తాసు పలికితే ఎలా

**– ప్రశ్నిస్తున్న మండల ప్రజలు**

**– అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 30 టిప్పర్లను అడ్డుకున్న బీఆర్ఎస్ బీజేపీ పార్టీ నాయకులు**



**జడ్చర్ల మార్చి 29 (ప్రజాజ్యోతి)**

నియోజకవర్గంలోనీ మిడ్జిల్ మండల పరిధిలో అయ్యవారిపల్లి దుందుభి వాగు వద్ద జిల్లా అధికారులు సీజ్ చేసిన ఇసుక డంప్ ను శనివారం ఇసుకసురులు అధికారతో కలిసి అక్రమ తరలింపుకు తెరలేపారు. గతంలో గ్రామస్తులు అందరు ఏకమై ఇసుక డంపును తరలించకుండా అడ్డుకున్న నేడు అధికారులే దగ్గరుండి ఇసుక తరలింపును చేపడుతుండడంతో గ్రామస్తులు వాగు పరివాహక రైతులు అధికారుల తీరును తప్పుపడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు ప్రతిపక్ష పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులతో కలిసి సుమారు అక్రమ తరలింపు చేస్తున్న 30 టిప్పర్లను అడ్డుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆదేశాలు బేఖా తరవుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని దుందుభి వాగులో చెక్ డ్యాములు నిర్మించి నీటిని ఒడిసి పట్టేందుకు లక్షల రూపాయలు వెచ్చించి చెక్ డ్యాములు నిర్మాణాలు చేసిన అక్రమా ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి మిడ్జిల్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో స్థానిక తాసిల్దార్ రాజు అనుమతుల పేరు చెప్పి ఇసుక అక్రమార్కులకు కొమ్ము కాసు న్నారని బిఆర్ఎస్ పార్టీ బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను మండల పరిధిలోని రాణిపేట గ్రామంలో కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై రైతులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ బీజేపీ నాయకులు అడ్డుకున్నారు అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టారు వెంటనే అక్రమాలకు పాల్పడు తున్న స్థానిక తహసిల్దార్ రాజును సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ సీసీ రోడ్డులకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు అయ్యవారిపల్లి గ్రామ రైతులను తాసిల్దార్ రాజు బూరిడి కొట్టించాడని బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న స్థానిక తహసీల్దా రును సస్పెండ్ చేయాలని వారు జిల్లా అధికారులను కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ భీమ్ రాజు నవీన్ చారి ప్రతాప్ రెడ్డి జంగారెడ్డి తో పాటు పలు గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదల సంక్షేమమె ప్రభుత్వ లక్ష్యం

**–ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, మార్చ్ 29 ప్రజాజ్యోతి**

కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు ఎంతో అండగా ఉన్నాయని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, మండలాలకు చెందిన 133 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి.సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సమాజంలోని ప్రతి వర్గానికి ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంద ని అన్నారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సహాయం అందించి వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపుతున్నా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకిత భావి భావంతో పని చేస్తుందని ముఖ్యంగా ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు వైద్య చికిత్సల కోసం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయా ల్లో పేద ప్రజలకు ఆశాకిరణంగా ఆశాకిరణంగా మారిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్ధంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అందరూ కలిసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు,లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## విశ్వావసు నామ నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రతిభ స్కూల్ విద్యార్థులు

**– శుభాకాంక్షలు తెలిపిన కరస్పాన్డెంట్.**



**నర్వ మార్చి 29 ప్రజా జ్యోతి :-**

ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి ఈ నెల ఆదివారం 30వ తేదిన తెలుగు విశ్వావసు నామ సంవత్సర కాలగ మనం ప్రారంభమవుతుంది. ప్రమాదాలు, ప్రమోదాలు, కలబోతగా గడిచిపోయిన క్రోధి నామ సంవత్సరం తెలుగు సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రాబోయే ఏడాదిలో నవ్య కాంతుల్ని నింపాలని మరో వసంతం విశ్వావసు నామ సంవత్స రానికి నర్వ ప్రతిభ స్కూల్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఉగాది పండుగ రోజు కచ్చితంగా అందరూ పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. స్కూల్ లో షడ్రుచుల పచ్చడిని చేసి విద్యార్థులకు పంచిపెట్టి తాగించారు. విశ్వాసానికి ప్రతీకైనా ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అంతా మంచి ఫలితం ఇవ్వాలని కోరుకుంటూ పాఠశాల కరస్పాడెంట్ టి హన్మంత్ రెడ్డి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ముందస్తు గా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాలు దర్శించుకున్న ఆదాయపు శాఖ కమిషనర్



**అలంపూర్, మార్చి 29(ప్రజా జ్యోతి) :**

జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత దర్శించుకున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఈవో ఆర్.పురేందర్ కుమార్, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి, అమ్మవారి ఆలయాల్లో జరిగే అర్చన, అభిషేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మితకు ఇక్కడ ఆలయాల విశిష్టతను వివరించారు.

## జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు..!

**– మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**నందిగామ, మార్చ్ 29(ప్రజాజ్యోతి):**



కొత్తూరు మండల పరిధిలోని ఇన్మల్ నర్వ గ్రామ శివారీలో ఉన్న జహంగీర్ పీర్ దర్గాలో రంజాన్ మాసం పురస్క రించుకుని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబాను నమ్ముకుంటే అంత మంచి జరుగు తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్, మార్చ్ 29 ప్రజాజ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తిమాజీపేట్ మండల పరిధిలోని నేరేళ్ల పల్లి, ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన పాఠశాలలకు కూచికుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తరగతి గదులలో ఏర్పాటు చేసేందుకు బోర్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చెరుకొని చదివిన పాఠశాలకు, తల్లి దండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇన్నోవా ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీ**

**- దైవ దర్శనానికి వెళ్తుండగా సంఘటన**



నాగర్ కర్నూల్ మార్చ్ 29 ప్రజా జ్యోతి (ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిపై ఇన్నోవా ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన శనివారం రోజు చోటుచేసుకుంది. ఈగలపెంట ఎస్సై వివరాల మేరకు ఇలా ఉన్నాయి శ్రీశైలం దర్శనానికి వెళుతుండగా పీకేటి డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో మహారాష్ట్రకు చెందిన ఐపిఎస్ అధికారి సుధాకర్ పటేల్ తో పాటు మరో వ్యక్తి భగవత్ కృష్ణారావు తీవ్ర గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య నిమిత్తం తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందని ఈగల పెంట ఎస్సై పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అల్లా దీవెనలు అందరిపై ఉండాలి ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు

**- ముస్లింల రంజాన్ ఉపవాస దీక్షలు ఫలించాలి**

**- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**

నాగర్ కర్నూల్, మార్చ్ 29 ప్రజా జ్యోతి

అల్లా దీవెనలు అందరిపై ఉండాలని, ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా ఉండాలని, ముస్లింల రంజాన్ ఉపవాస దీక్షలు ఫలించాలని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యుడు మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ లో రంజాన్ మాసం సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దపండుగగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి జరుపుకోవాలని ముస్లిం సోదర, సోదరీమణుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని వివిధ మస్జీద్ ల ఇమామ్,మౌజమ్ లను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించి ఒక్కొక్కరి 2,500 రూపాయల నగదు తోఫాలు అందించారు. ఈ కార్య



క్రమంలో ముస్లిం మత పెద్దలు సాధిక్ పాష, షేక్ యాకూబ్ బావజీర్, షేక్ ఫరీదా అహ్మద్,సయ్యద్ రఫీ యుద్దీన్, గొట్టం దర్గా ముతవల్లి ఖాజా బాబా, అబ్దుల్ హక్ మాజీ కౌన్సిలర్ షాజహాన్, మాజీ మున్సిపల్ కో-ఆప్షన్స్ సభ్యుడు ముస్తాఖ్ అహ్మద్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు హనుమంతరావు, బాబురావు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ శాఖకు 37 లక్షల ఆదాయం అచ్చంపేట పశువుల గొర్రెల మేకల సంత వేలంలో పాల్గొన్న పాటదారులు

**- 35 లక్షల 5 వేల కు పాట పాడి సొంతం చేసుకున్న కే అంజనేయులు**

**- వేలం రూపంలో మున్సిపల్ శాఖకు 48 లక్షల పదహారువేల రూపాయల ఆదాయం**

నాగర్ కర్నూల్ జిల్లా మార్చి( 29 ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ లో శనివారం పశువుల మేకల గొర్రెల వేలం పాట కార్యక్రమానికి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ యాదయ్య సర్కార్ పాటగా 36 లక్షల 99,300 ప్రకటించగా సంతలో పాల్గొన్న ఏడు మంది పాటదారులు 1000 రూపాయల చొప్పున పెంచుతూ సవాల్ పాట పాడుతూ చివరికి ఆంజనేయులు పాటదారుడు 37 లక్షల 5000 రూపాయలకు వేలం పాట పాడి పశువుల మేకల గొర్రెల సంతను కైవసం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా గత వారం నిర్వహించిన తై బజార్ వేలంలో కూడా ఆంజనేయులు వ్యక్తి 11 లక్షల పదకొండు వేల రూపాయలకు టెండర్ దక్కించుకున్నాడు. ఈ రెండు వేలంపాట ద్వారా అచ్చంపేట మున్సిపాలిటీ కార్యాలయానికి 48 లక్షల పదహారువేల రూపాయల ఆదాయం సమకూరినది , అనంతరం వేలం పాట నెగ్గించుకున్న వారికి మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



కమిషనర్ యాదయ్య సమక్షంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ సంతలో నియామ నిబంధనలకు లోబడి రేట్ల పట్టిక ఆధారంగా పైకం వసూలు చేయాలని, అదనంగా రూపాయలు వసూలు చేస్తే మున్సిపల్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని టెండర్ దక్కించుకున్న వ్యక్తికి వారు వివరించారు. ఈ వేలం పాట లో మున్సిపల్ సిబ్బందితో పాటు కౌన్సిల్ సభ్యులు వేల పాటదారులు తదితరులు పాల్గొన్నారు

## ముస్లింల ఉపవాస దీక్షలు ఫలించాలి ఎమ్మెల్యే డాక్టర్.రాజేశ్ రెడ్డి



నాగర్ కర్నూలు, మార్చి 29 ప్రజా జ్యోతి

ముస్లింల రంజాన్ ఉపవాస దీక్షలు ఫలించాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ముస్లిం సోదరులకు గ్రామానికి చెందిన రాకేష్,జగదీశ్, ఈశ్వర్లు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్ఠతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని, రంజాన్ మాసం సమాజంలో సంతోషాన్ని,



సౌభ్రాత్రుత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ముస్లింల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిదులు కేటాయించి వారి సంక్షేమం కొరకు అన్ని విధాల తోడ్పడుతుందని అన్నారు.అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల కాంగ్రెస్ నాయకుడు ఖాజా బాబా, ఎమ్.డి.జబ్బార్, గ్రామ ముస్లిం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు ఇసుక ట్రాక్టర్ పట్టివేత.

**- యజమాని పై కేసు నమోదు.**


నర్వ మార్చి 29 ప్రజా జ్యోతి :-



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని నర్వ ఎస్సై కురుమయ్య హెచ్చరించారు. శుక్రవారం తెల్లవారు జామున పెద్ద కడుమూరు గ్రామ శివారు లో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అందాజు నాలుగున్నర గంటల సమయంలో చిట్యాల గ్రామానికి చెందిన పుల్లరి మారుతి తండ్రి పుల్లరి మారెప్ప ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తుండగా నర్వ పోలీసులు పట్టుకున్నారుపుల్లరి మారుతి పై కేసు నమోదుచేసి,అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించి తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుంది .అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠినంగా శిక్షలు ఉంటాయని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసే వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# రిలే నిరాహార దీక్ష విరమణ బొక్క నరసింహారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి




మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి మీర్పేట్ ప్రాంతాల్లో పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలని బిజెపి డివిజన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి డిమాండ్ చేశారు. పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి మూడు రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగించడం జరిగింది చివరి రోజున ముఖ్య తిథిగా హాజరైన బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాగే చేస్తే ఇంటికే పరిమితం చేశారని గుర్తు చేశారు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ఈ సందర్భంగా అన్నారు బిజెపి డివిజన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ బిక్షపతి చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చేతగాని ప్రభుత్వమని పేదలపై భారం మోపడం భావ్యం కాదని మీర్పేట్ లో అభివృద్ధి జరిగింది అనటం ఒక బూటకం ఒక నాటకం అని అన్నారు ఇక్కడ గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ ప్రజానీకాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమని పేద ప్రజలు ఆదుకోవాల్సింది పోయి పైగా ఇంటి పన్నులు పెంచడం భావ్యం కాదని అన్నారు మీర్పేట్ లో సీసీ రోడ్లే గాని డ్రైనేజీ వ్యవస్థ గాని ఏమాత్రం బాగోలేదని ఈ సందర్భంగా అన్నారు పేద, మధ్యతరగతి కుటుంబాలకు పాత, కొత్త కాలనీలోని ఇళ్లకు జీహెచ్ఎంసీ వసూలు చేస్తున్న పన్ను విధానానికి 50 శాతం తగ్గించాలని డిమాండ్ చేశారు. వెంటనే అభివృద్ధి పనులు నిర్వహించకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని డిమాండ్ చేశారు అనంతరం నిరాహార దీక్షలో పాల్గొన్న బిజెపి శ్రేణులకి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బిజెపి కార్యకర్తలు మహిళలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మనపిల్లలను చేర్చాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ,మార్చి 28, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-




కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై చర్చ. స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు. ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టే ఎందుకు ప్రత్యేక చర్యలు. పారదర్శకంగా విచారణ బాధితులకు న్యాయం అందించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు. మన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పేలా చర్యలు తీసుకోవాలని, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం – హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతులు, గిరిజన – దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు – కేసుల పరిశీలన. కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకుకేటాయించిన భూముల రక్షణ. అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టల్లో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత. నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవ రెడ్డి, జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీఓలు, డీస్పీలు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# వీరభద్రయ్య కుల సంఘం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష

**- 3గంటలపాటు రామనామ స్మరణ చేయించి ఒలిపించిన**

**- సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**




రాయపోల్ మార్చ్ 29 ప్రజా జ్యోతి

మేము కూడా భద్రాచల రామయ్య కల్యాణానికి గోటి తలంబ్రాలు అందిస్తామని గజ్వేల్ లోని వీరభద్రయ్య కుల సంఘం వారు శనివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహిస్తున్న కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామాన్ని స్మరిస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అక్కడే అందజేశారు. భక్తులు మాట్లాడుతూ మామే భద్రాచల రాముణ్ణి దర్శించుకోలేకపోనా కూడా మామే అందించే ఈ తలంబ్రాలు రామయ్య పాదాల దగ్గరకు చేరడం మేము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలమో అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాలో ఇలాంటి రామభక్తిని కలిగించిన రామకోటి రామరాజు చేస్తున్న సేవలకు గాను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబద్రయ్య కులసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థికి లయన్స్ క్లబ్ చేయూత: కొండ విజయ్ కుమార్




శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి):

చదువులో రాణిస్తున్న ఉత్తమ విద్యార్థికి లయన్స్ క్లబ్ హోప్ చేయూత అందించింది. చందానగర్లో నిర్వహించిన కార్యక్రమం లో లయన్స్ క్లబ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కొండ విజయ్ కుమార్ విద్యాలో రాణిస్తున్న కార్తీక్ 10 వ తరగతి విద్యా కోసం రూ 25 వేల రూపాయల చెక్కును అందచేయడం జరిగింది. కార్య క్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ మర్రి ప్రవీణ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ శ్రీధర్, రీజియన్ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, లయన్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఐ


# సబ్ రిజిస్టర్ ను సన్మానించిన అనంత్ రెడ్డి

చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):

చేవెళ్లలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దాసరి వెంకటరమణ ఇటీవల తను రచించిన ఆనందం కథల పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన సందర్భంగా చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువతో సత్కరించారు. భవిష్యత్తు లో మరెన్నో నవలలు రాయాలని మరెన్నో పురస్కారాలు, అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అబిలాష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**– అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శోభారాణి**




**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):**

మానవ అక్రమ రవాణా అరికట్టుటకు కృషి చేయాలని ఏపిఎం శోభారాణి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వివో అధ్యక్షురాలకు వివోఏలకు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపిఎం శోభారాణి పాల్గొని మాట్లాడుతూ... ప్రేమ,పెళ్లి, ఉద్యోగం, ఉపాధి, సినిమా అవకాశాల పేరుతో అక్రమ రవాణా అధికంగా ఉందని, అరికట్టే దిశగా చర్యలు చేపట్టడంతోపాటు అవగాహన కల్పించాలన్నారు. అపరిచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అమ్మాయిలు ఫోన్లో పరిచయమైన వారిని నమ్మకూడదని సూచించారు. ఫోన్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సప్ అపరిచితులను పరిచయం చేసుకుంటారు అని ఆ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఏమైనా చేస్తారని మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. గ్రామాలలో మహిళలు అందరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఆర్పి, సి సిలు, సాగర్, శ్రీనివాస్ నరసింహులు, అకౌంటెంట్ అరుణ, షబ్బీర్, మానయ్య, ప్రభాకర్ మహిళా సమాఖ్య సిబ్బంది చిన్నంకి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలి

**– హన్షి పరంజీత్ సింగ్**




**అమీర్ పేట,మార్చి 29 (ప్రజాజ్యోతి) :**

ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని వరల్డ్ కరాటే ఫౌండేషన్ రెఫరీ హన్షి పరంజీత్ సింగ్ అన్నారు. అమీర్ పేటలోని గురు గోబింద్ సింగ్ జీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఫస్ట్ తెలంగాణ స్టేట్ కుబోడో శిక్షణ శిబిరానికి శనివారం ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరంజీత్ సింగ్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నేరాలు పెరిగి పోయాయని అన్నారు. నేరస్తుల నుంచి తమను తాను రక్షించుకునేందుకు కనీస యుద్ధ మెలకువలు ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు యుద్ధ విద్యల్లో నైపుణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. రెండు రోజుల కరాటే శిక్షణను నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తున్నందుకు నిర్వాహకుడు షిహాన్ బాబురాజ్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం బాబురాజ్ మాట్లాడుతూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను అభ్యసించడం ద్వారా దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఇతరులను రక్షించే సామర్థ్యం లభిస్తుందని వివరించారు. ప్రసంగం అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు డీఎల్ నారాయణ, మురళిధర్, సువర్ణ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి సర్కార్ కి రేట్ ఫిక్స్ ప్రజా పాలన కాదు పేద ప్రజల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ పాలన

**– కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి**

**– ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తల్లోజు ఆచార్య**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా ఈరోజు లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజక వర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు కల్వకుర్తి ఇన్చార్జ్ తల్లోజు ఆచార్య దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసారని, కేవలం కేంద్ర ప్రభుత్వా నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, మున్సి పాలిటీలు, కార్పొరేషన్లు అమృత్ మిషన్ నిధులతో అభివృద్ధి చెందుతు న్నాయని తెలిపారు. ప్రస్తుతం పన్నుల పెంపు కారణంగా సామాన్య ప్రజలకు భారం కలిగించడంతో పాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. వెంటనే పన్నుల పెంపును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తల్లోజు ఆచార్య మాట్లాడుతూ మీదిపేట్లో పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించకపోతే రానున్న రోజుల్లో రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు పేద ప్రజల ఇంటిపై పన్నుల భారం మోపడం కాంగ్రెస్ పాలకు ఇది పరాకాష్ట అని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఏ విధంగా చేసిందో కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధైర్యం వెళ్లి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు రానున్న ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పి ఇంటికి పరిమితం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమం లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 4 వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి):**




శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీలు. పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమంలో టీపిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ గారు పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ప్రవేశాల దందా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్**

**చేవెళ్ల మార్చ్ 29(ప్రజా జ్యోతి):**




ప్రైవేటు పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణచందర్ రావు కి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు విద్యా సంవత్సరం ముందే ప్రవేశాలు తీసుకోనే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షులు మహేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తున్నాయన్నారు. పలు ప్రైవేట్ పాఠశాలలో దుస్తులు, పుస్తకాలు అమ్ముతున్నరాన్నారు. స్థానిక ఎంఈఓలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించక పోవడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం వహించే ఎంఈఓలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల అనుమతులు పూర్తిగా తీసుకోకుండానే అనేక ప్రైవేట్ పాఠశాల యదేచ్చగా నడుపుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఎంఈఓ లు తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కనీసం విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికైనా సకాలంలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించి ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో ఉపాధ్యాయులు, ఎంఈఓ లు కీలకపాత్ర పోషించాలన్నారు.

## కార్యాలయానికి కదిలి వచ్చిన "శంకరుడు" ఆదాయ ధృవపత్రాల జారీకి ఎందుకంత సమయం

- ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథిని ప్రశ్నించిన ఎమ్మెల్యే శంకర్
- సాంకేతిక లోపాలు తలెత్తాయని తహసిల్దార్ పార్థసారథి సమాధానం
- యువతకు సకాలంలో ప్రభుత్వ ధ్రువపత్రాలు జారీచేయాలని ఆదేశాలు
- సాంకేతిక లోపాలపై కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే
- రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



ఫరూక్నగర్, మార్చి 29 ప్రజా జ్యోతి ( ప్రతినిధి)

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి, ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకునే యువత వార్షిక ఆదాయం, కుల తదితర ధృవపత్రాల జారీ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఫరూక్ నగర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యువత ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని రూపొందించి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడానికి వేలాదిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్షిక ఆదాయ ధ్రువపత్రాలు, కుల తదితర సర్టిఫికెట్లను పొందడానికి కార్యాలయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ధ్రువపత్రాల జారీకి చాలా సమయం పడుతుందని, తమకు నిర్లక్ష్యం జరుగుతుందని యువత కొందరు ఎమ్మెల్యే కార్యాలయానికి మొరపెట్టుకోగా దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అసలు కార్యాలయంలో ఎందుకు ఇంత ఆలస్యం జరుగుతుం దన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడానికి "కార్యాల యానికి కదలి వచ్చారు". ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ పార్థసారథిని ఏం జరుగుతుందని? ప్రశ్నించారు. ధ్రువ పత్రాల జారీ ప్రక్రియలో ఎందుకు ఆలస్యం? జరుగుతుందని సిబ్బందిని ప్రశ్నించారు. వారం రోజుల్లో దాదాపు 1249 దరఖాస్తులు వార్షిక ఆదాయం ఇతర ధృవ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అయితే వీటిని వేగవంతంగా ఇచ్చేందుకు సిబ్బంది అహర్నిశలు పనిచేస్తున్నారని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే సాంకేతిక లోపాలతో సర్వర్ డౌన్ అవుతుండ దంతో ధృవ పత్రాల జారీకి కొంత జాప్యం జరుగుతుందని అధికారి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ లో మాట్లాడారు. రాజీవ్ యువ వికాస్ కార్యక్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపడుతుందని యువత ఎందరో దీనిని సద్వినియోగం చేసుకోవడానికి ధ్రువ పత్రాల కోసం కార్యాలయానికి వస్తున్నారని సాంకేతిక లోపాలను సవరించి వెంటనే యువత దరఖాస్తు చేసుకునే అంశాలపై దృష్టి పెట్టిందని వారికి తగిన సమయంలో సర్టిఫికెట్లను అందజేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. దీంతో కలెక్టర్ సాంకేతికంగా ఏర్పడిన సమస్యలను వెంటనే అధిగమించి అన్ని కార్యాలయాల్లో యువతకు సకాలంలో సర్టిఫికెట్లు అందజేసే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**ఆలస్యం జరగొద్దు - ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు**

రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వన్ టైం సెటిల్మెంట్ తరహా ఒక గొప్ప అవకాశాన్ని ఇస్తుందని ఈ పథకం వస్తే యువకులు లైఫ్ లో బాగా సెటిల్ అవుతారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అందుకే యువత వీటిని పొందడానికి ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, ఈ సమస్య తెలిసి స్వయంగా తానే పరిశీలించడానికి వచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించి వెంటనే అందరికీ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన 1249 కి పైగా వచ్చిన దరఖాస్తులను వెంటనే విడుదల చేసే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సయ్యద్ ఖదీర్, దాకం మనీష్, సోలిపూర్ అనిల్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఒక సిసి కెమెరా100మంది పోలీస్ ల తో సమానం



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ /29 ( ప్రజా జ్యోతి )

ఒక సిసి కెమెరా100మంది పోలీస్ సిబ్బందితో సమానంగా పని చేస్తుందని సిసి కెమెరా లతో నేరస్థులను గుర్తించవచ్చుఅని బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు .బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంచారపురి కాలనీలో శనివారం బస్తీవాసులతో బోయినపల్లి పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆయన డిఐ సర్దార్ నాయక్ తో కలిసి లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..నేరాల నియంత్రణకు సిసి కెమెరాల తోడ్పాటు ఎంతో ముఖ్యమైందని అన్నారు.కాలనీలలో అవసరమైన చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే నేర రహిత సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కాలనీలలో ఆకతాయిల ఆట కట్టించేందుకు కూడా కెమెరాలు ఉపయోగ పడతాయని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.నూతనంగా వచ్చిన చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వాటిని ప్రజల రక్షణ కోసం ఉపయోగి స్తామని తెలిపారు. కార్యక్రమం లో స్థానికులు వివిధ కాలనీల ప్రతినిధులు బోయినపల్లి, ఎస్ఐ శివశంకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు రవీందర్ యాదవ్ తోఫా

- శేరిలింగంపల్లిలోని స్థానికులకు నిత్యావసర సరుకులు అందజేత
- పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలుపు
- కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు అభివృద్ధి ఫలాలు
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి):

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తోఫాను అందజేశారు. శేరిలింగంపల్లిలోని స్థానిక ముస్లింలకు నిత్యావసర సరుకులను అందించిన రవీందర్ యాదవ్.. వారికి రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ తో ముద్రించిన బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులను అందజేసినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ స్పూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.మనకు తోచిన విధంగా సహాయం చేద్దామని కోరారు. బ్యాగ్ లపై ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలుపుతో పర్యావరణాన్ని కాపాడేందుక అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వెల్లడిం చారు. భారాస పాలనలో ముస్లింలకు అండగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు.కేసీఆర్ పాలనలో మైనార్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగింద న్నారు.కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శించారు.ముస్లింలే కాదు సబ్బండ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాదీ ముబారక్ తో పేద ముస్లింల వివాహానికి పెద్దన్నలా కేసీఆర్ అండగా నిలిచారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసనే అధికారంలోకి రాబోతుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

- ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



బాలానగర్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఉగాది పండగ, తెలుగు ప్రజల నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని, దినదినం అభివృద్ధి చెందుతూ మంచి మార్గములో నడుచుకుంటూ పది మందికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకు పోయేందుకు కార్యక్రమా లను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా రెయిన్బో పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని రెయిన్బో పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం రెడ్డి సంక్షేమ సంఘంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ, పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాల చిన్నారులు చేపట్టిన పలు కార్యక్రమాలను తిలకించిన వారు విద్యార్థుల కు ప్రశంసా పాత్రలను అందిస్తూ ఆశీర్వదించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను పాఠశాల నిర్వాహకులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. షడ్రుచుల సమ్మేళన మయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్ల కు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకను గుణంగా పని చేస్తుందని, భవిష్యత్తులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో నేడు ప్రత్యేక పూజలు

**శామీర్ పేట్, మార్చి 29,(ప్రజాజ్యోతి)** ఉగాది పర్వదినం సందర్భంగా తూముకుంటలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో నేడు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్య పరి వ్రాజక, డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి తెలిపారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ఆయన విలేకరులకు వెల్లడించారు." విశ్వ వసు నామ" తెలుగు నూతన సంవత్సరం సందర్భం గా ఆదివారం సాయంత్రం 5.00 గంటలకు నవగ్రహ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు గాయత్రి మహా క్షేత్రంలో వేద పండితులు సూర్యనారాయణ, హనుమత్ ప్రసన్న పండితులు పంచాంగ శ్రవణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ

**– గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం**



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని చేవెళ్ల ఎమ్మార్వో ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... ప్రతి నెల గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించడం ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహించడం, సమాజంలో వివక్షత అసమానతలను తొలగించడానికి కృషి, ప్రతి ఒక్కరు సమాజం లో సమానంగా ఉండడానికి వివక్షత లేకుండా జీవించడానికి హక్కులు దోహద పడతాయన్నారు.హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్ట పరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. పౌరులు ఒదరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు.ఒకరు ఇంకొరిపై వివక్ష చూపితే చట్టరీత్య నేరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, గుండాల గ్రామ అధ్యక్షుడు కొండ పురం మల్లేష్, మాదిగ, కందవాడ గ్రామ అధ్యక్షుడు గిరిగళ్ళ మహేందర్ మాదిగ పాల్గొన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్

**– ఊరెళ్ళాలో సిసి కెమెరాల ఏర్పాటుకు మాజీ వైస్ ఎంపీపీ లక్ష రూపాయల చెక్కు సీఐకి అందజేత**



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నేరాలను కట్టడి చేస్తాయని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరేళ్ల వార్డ్ కార్యాలయం దగ్గర చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం సీఐ భూపాల్ శ్రీధర్ కి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ... ప్రతి గ్రామంలోనే కాకుండా ప్రతి ఇంటికి కూడా వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చి లక్ష విరాళం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ను సీఐ అభినందించారు. యువకులు మద్యానికి డ్రగ్స్‌కు బానిస అవుతున్నారని వాటికి బానిసలు కాకుండా వాళ్ళ తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అలాగే గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న వారికి సిఐ చేతిలో మీదుగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సైలు సంతోష్ రెడ్డి, శిరీష, ఊరెళ్ళ మాజీ సర్పంచులు జహంగీర్, ఊరడి నరసింహులు, చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విట్టలయ్య, బూత్ అధ్యక్షుడు కరుణాకర్, పవన్ కుమార్, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రైవేట్ స్కూల్స్ అడ్మిషన్స్ పేరుతో దందా

**– ప్రైవేట్ పాఠశాలలకు డిఇఓ అండదండలు**
**– ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



**మొయినాబాద్ మార్చ్ 29 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ జిల్లా డీఈవో మండల ఎంఈఓ లు పట్టించుకోవడంలేదని అన్నారు అనేక పాఠశాలలు ఇంటర్నేషనల్ స్కూల్లో పేరుతో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు చేర్చుకుంటున్న ఆ విద్యాసంస్థల కనీసం పర్మిషన్ ఉందా అని అడిగేటట్లు కూడా విద్యాశాఖ అధికారులు లేరు దీనిబట్టి అర్థమవుతుంది విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముడు పోయారని అందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరానికి ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుం టున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినా బాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు , రేశ్వంత్, సాయి కిరణ్, దిలీప్, అనిల్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రేష్ఠ స్పోర్ట్స్ అకాడమిలో ఉగాది పంచాంగ శ్రవణం

**శామీర్ పేట్, మార్చి 29,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట పరిధిలోని శ్రేష్ఠ స్పోర్ట్స్ అకాడమిలో ఉగాది పండగను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం 5 గంటలకు పెద్ద ఎత్తున తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ అకాడమి వ్యవస్థాపక చైర్మన్ చలపతిరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాకు వెల్లడించారు. మహా మంత్రో పాసక, వాస్తు జ్యోతిష్య ఆచార్య బ్రహ్మశ్రీ మాదుగుల శివప్రసాద్ గురువు ఆధ్వర్యంలో ప్రజలకు నూతన తెలుగు ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి శామీర్ పేట మండలం, తదితర ప్రాంతాల ప్రజలు విచ్చేసి శివప్రసాద్ గురువు చే నిర్వహిస్తున్న పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఆశ్రమాలు ప్రశాంతతకు నిలయాలు బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు

- శని అమావాస్య పురస్కరించుకొని శనీశ్వరునికి తైలాభిషేకం చేసిన మంత్రి
- పూర్ణాహుతిలో పాల్గొన్నా మంత్రి
- వేలాదిగా దర్శనం చేసుకున్న భక్తులు



సంగారెడ్డి ,మార్చ్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఆశ్రమాలు ప్రశాంతతకు నిలయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. జిల్లా లోని ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దస్తగిరి ఆశ్రమాన్ని శనివారం సందర్శించి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చెందిన వేద పండితులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శని అమావాస్య సందర్భంగా ఆయన శనైశ్వర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో శని యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హాజరైన ఈ ప్రత్యేక కార్యక్రమానికి భక్తుల అధిక సంఖ్యలో హాజరయ్యారు. శనైశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మంత్రి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. శని అమావాస్య పురస్కరించుకొని మీద పండితులు ఇక్కడకు వచ్చిన భక్తులకు మహిమపై ప్రవచనాలు అందించారు భక్తులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హోమాలలో పాల్గొనడం విశేషంగా కనిపించింది ద్వారా భక్తుల కోరికలు నెరవేరాలని మంత్రిగారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు ఆశ్రమం అభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాట్లాడుతూ బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఎంతో పవిత్రమైన స్థలమని ఇక్కడ భక్తులు శనీశ్వరుని కృపను పొందడానికి ఎంతో విశ్వాసంతో వస్తుంటారని మంత్రి తెలిపారు. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామని అవధూత గిరి మహారాజ్ మాట్లాడుతూ దస్తగిరి మహారాజా ఆశ్రమంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తరిస్తున్నా రన్నారు. నేడు వేలాదిగా భక్తులు రావడం సంతోషంగా ఉందన్నారు . ఆశ్రమ కమిటీ తరఫున తీర్థ ప్రసాద వితరణ తో పాటు వచ్చినవా భక్తులకు సౌకర్యంగా వస్తువులు కల్పించడంతో భక్తులు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రితో పాటు పలువురు ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధి పతురాలు శ్రీశ్రీశ్రీ అనసూయ మాత, నందిని మాత, ఆశ్రమ కమిటీ చైర్మన్ అల్లాడి వీరేశం, సాయిరాం, ఫుల్ మామిడి రాజు , బిక్షపతి, ప్రసాది మధు శేఖర్, అశోక్ బాబు, అశోక్ రాజ్ , శివరాజు పాటిల్, అమర్నాథ్, సంగమేశ్వర్, ఆశ్రమ పండితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేకమంది వేలాదిగా భక్తులు గ్రామస్తులు ఆశ్రమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :

మణికొండలోని పైపులైన్ రోడ్ లో గల దిలీప్ సూపర్ మార్కెట్ సమీపంలో అవొప పుప్పాలగూడ శాఖ అధ్యక్షుడు దారం వేణుమాధవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ మీనా ముత్యాలు, అవొప రాష్ట్ర అధ్యక్షులు మల్లీపెద్ది శంకర్, అవొప రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వేసవిలో బాటసారులకు చాలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి కూడళ్లలో చాలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. చాలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అవొప సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ ఉపాధ్యాయుడు దారం మల్లయ్య, సాయిరాం, కృష్ణ ,రాములు, సాయిబాబా, మణికంఠ, విక్రమ్, బాలరాజు, భాను చందర్, యుగంధర్, స్రవంతి, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలు కు అవసరమైన చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి , మార్చి 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు. సహకార శాఖ, ఐకెపి, పోలీసు, రవాణా శాఖ సిబ్బందితో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ సమీక్ష. యాసంగి ధాన్యం కొనుగోల్ కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోల్ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన సహకార శాఖ ,ఐకెపి, రవాణా, పోలీసు, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ,అధికారులతో రైస్ మిల్లర్లు, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో 24 -25 సంవత్సరానికి జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 195 కేంద్రా లు దొడ్డ రకం ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేయనున్నట్లు, 21 కొనుగోలు కేంద్రాలు సన్నరకం దాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యం లో, ఐకెపి ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రాలు ,33 కొనుగోలు కేంద్రాలు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ,ఒక కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవ్ రావు , డిసిఏస్ఓ, శ్రీనివాస్ రెడ్డి డీఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి , ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## సమతా నగర్ లో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి

- కార్పొరేటర్ పందాల సతీష్ గౌడ్



బాలానగర్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ లో కార్పొరేటర్ పందాల సతీష్ గౌడ్ స్థానిక సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సమతానగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసుకుని కమ్యూనిటీ హాల్ ను కాలనీవాసులకు అందుబాటులో తీసుకువస్తామని కార్పొరేటర్ సతీష్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని, వాటి సమస్య తో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత విద్యుత్ అధికారులతో చర్చించి అతి త్వరలో విద్యుత్ సమస్యను పరిష్కరించి మూడు స్తంభాలను కూడా వేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింలు, సతీష్ గౌడ్, కెబిఎన్, నారాయణ, ఇ.లింగస్వామి, కె. యాదగిరి, యు. వెంకటేష్, కె. భాస్కరరావు, పి.సుకృత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏసిపి

చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మున్సిపాలిటీ దామరగిద్ద వార్డులో సీనియర్ నేషనల్ క్రీడాకారుడు బోడ అనిల్ కుమార్ జ్ఞాపకార్థం వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి 6 వ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం చేవెళ్ల ఏసీపి కిషన్ నాయక్, సీఐ భూపాల్ శ్రీధర్ ప్రారంభించారు. టోర్నమెంట్ రెండు రోజులు నిర్వహిస్తున్నామని ఎంట్రీ ఫీజు 500 చెల్లించాలని రూరల్ విభాగంలో మొదటి బహుమతి 30 వేలు, రెండో బహుమతి 20 వేలు, మూడో బహుమతి 10 వేలు. ఓపెన్ టు ఆల్ విభాగాల్లో మొదటి బహుమతి 50 వేలు,రెండో బహుమతి 30 వేలు, మూడో బహుమతి 20 వేలు ప్రైజ్ మనీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. టోర్నమెంట్ ఆడడం వల్ల స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. నేషనల్ క్రీడా కారుడు బోడ అనిల్ జ్ఞాపకార్థం అతని పేరుతో టోర్నమెంట్ నిర్వహిస్తున్న వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆయన అభినందించారు. కార్యక్రమంలో దామరగిద్ద గ్రామ మాజీ సర్పంచ్ లు వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా,చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, ఊరెళ్ల మాజీ సర్పంచ్ మహమ్మద్ జాంగిర్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ బీజేపి పార్టీ సభ్యులు డాక్టర్ వైభవ్ రెడ్డి, బేగరీ ప్రభాకర్, ఏర్పుల అంజయ్య, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఉగాది పండుగ వేడుకలు



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం మార్చి 30 తేదీ నుంచి ప్రారంభం సందర్భంగా ఉగాది పండుగను విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ధరించి వైభవంగా జరుపుకున్నారు.ఉగాది పచ్చడి అంటే తీపి పులుపు ఉప్పు, కారం చేదు అనే ఆరు రుచుల మిశ్రమం జీవితం ఆనందం విచారం కోపం అసహ్యం భయం ఆశ్చర్యం యొక్క మిశ్రమాన్ని సూచిస్తుందన్నారు. విద్యార్థులు కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని కష్టాలకు కుంగిపోకుండా సుఖాలకు పొంగిపోకుండా జీవితమంటే తీపి చేదుల కలయికాని అన్నింటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి, తెలుగు సంవత్సరం, నెలల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి మల్లేశం, ఉపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీనివాస్, శివ కుమార్, దండబని, ప్రవీణ్, రబియా, షాహిన, హుర్జన్, కాశి జగదీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**కేశంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)**

కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట మెయిన్ కూడలిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చుక్క శేఖర్ గౌడ్ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి రెండు రూపాయల కిలో బియ్యం కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండలాలు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారని అదేవిధంగా పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు దీక్ష దక్షతతో తెలుగుదేశం పార్టీని నడిపి ప్రజల మన్ననలు పొందిన ఘనత ఎన్టీ రామారావు దక్కిందని అన్నారు ఎన్నో రంగాలలో ఆయన రాణించారని అదేవిధంగా పౌరాణికంలో గాని సినీరంగంలో ఆయన నటన అద్భుతమని చుక్క శేఖర్ గౌడ్ కొనియాడారు అనంతరం ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన సందర్భంగా ప్రజలకు పండ్లు టిట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అశోక్ గోపాల్ నరసింహ చావన్ కుమార్ పుట్నాల రాజు పుట్నాల గణేష్ లింగం తో పాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# విజయ డైరీ పార్లర్లను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, మారుతి 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-**



తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి విజయ డైరీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మరియు రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ గోపల్ సింగ్ పాల్గొన్నారు. మహిళా శక్తి ఆధ్వర్యంలో విజయ డైరీ బైపాస్ రోడ్ నందు గల జిల్లా మహిళా సమైఖ్య భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను, మరియు ప్రభుత్వ వైద్య కళాశాల నందు విజయ డైరీ పార్లర్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయ డైరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడలిలో విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. విజయ ఉత్పత్తులు నాణ్యమైనవి అని ప్రజలు అందరు విజయ పాలు మరియు పాల పదర్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలల్లో విజయ పార్లర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా యువతకు ఉపాధి కల్పించే ఏర్పా ట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో విజయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచే క్రమంలో హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలకు వాహనాలు ఏర్పాటు చేసి విజయ పాలు మరియు పాల ఉత్పత్తులు సరఫరా చేస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విజయ పాలు లభ్యం అవుతున్నాయని, ప్రజలందరు " విజయ తెలంగాణ" ఉత్పత్తులనే వాడాలని కోరారు. జిల్లాలో విజయ పాల విక్రయాలు పెంచుకొనుటకు మరిన్ని విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేస్తామని, విజయ ఉత్పత్తులు అందరికి అందుబాటులో ఉంచుటకు చేర్యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, జనరల్ మేనేజర్ మధుసూధన్ రావ్, విజయ డైరీ ఉద్యోగులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కొడంగల్ మార్చ్ 29 ప్రజా జ్యోతి న్యూస్:**



శనివారం ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గం కొడంగల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఇఫ్తార్ విందుకు విచ్చేసిన మైనారిటీ సోదరులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కొడంగల్ ప్రజలు నాకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారు కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చు.. వాళ్లను పట్టించుకోవద్దు నేనేం చేస్తానో ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదు వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది నేను ఆనాటి నుంచి ఇప్పటి వరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ కొడంగల్ లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరుచేశాం ఒక్క సంతకంతో కొడంగల్ కు అన్నీ వస్తాయి మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదు చిట్టీ రాసిస్తే చాలు నేను కొడంగల్ కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తానని కొడంగల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలకు భరోసా కల్పించారు కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావాన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం





**శామీర్ పేట్, మార్చి 29,(ప్రజాజ్యోతి)**

సేవా భావాన్ని పెంపొందించేందుకు ఎన్ ఎస్ ఎస్ ఎంతో కృషి చేస్తుందని, (జాతీయ సేవా సమితి ) ప్రోగ్రామ్ అధికారి శోభారాణి తెలిపారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ కళాశాల కోఠి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వ్యాలంటీర్లు 7రోజుల పాటు ప్రత్యేక గ్రామ శిబిరాలు ఏర్పాటు చేసి, సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రగతి మహా విద్యాలయం ప్రిన్సిపల్ మాధవీ లత, ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శోభారాణి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు గాను మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం వలన వాతావరణంలో మార్పులు వస్తాయని. వర్షాలు విస్తారంగా కురుస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అనంతరం అలియాబాద్ లోని ఓల్డ్ ఏజ్ హెూం ను ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కాసేపు ముచ్చటించి వారి అనుభవాలను పంచుకున్నారు. తాము మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, తమకు ఏ అవసరం ఉన్న కూడా తమకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ డా. శోభారాణి, వాలంటీర్లు, ప్రగతి మహా విద్యాలయం ప్రిన్సిపల్ డా. మాధవీ లత, అమిత్ సింగ్,ఉపాధ్యాయులు హరినాక్షి, నవిత బన్సాకర్, అంగన్వాడీ టీచర్ పుష్ప, రాజమణి,రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వికలాంగుల పట్ల కాంగ్రెస్ పార్టీ చిన్నచూపు విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య

- పింఛన్లు పెంచుతామని నేటికీ పింఛన్ల ఊసే లేదు
- ఏప్రిల్ 4 నుంచి 11 వరకు జిల్లాల అనుబంధ విభాగాల సమావేశాలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధానికి సన్నద్ధం కావాలని పిలుపు

యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):

వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని అనుబంధ విభాగాల పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటుచ చేసుకోవాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. శనివారం ఆయన యాచారంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులను చిన్నచూపు చూస్తుందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచుతామని నేటికీ పింఛన్ల ఊసే లేదన్నారు. ఏ శాఖలోనూ వికలాంగుల సంక్షేమానికి నిధులు లేకపోగా బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమానికి వాటానే లేదన్నారు. ఈ క్రమంలో రానున్న రోజుల్లో బలమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధానికి సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి జిల్లాలో అన్ని అనుబంధ విభాగాల పూర్తి కమిటీ లేని చోట నిర్మాణం చేసుకోవాలని పేర్కొన్నారు. మొదటి విడతగా ఏప్రిల్ 4 నుంచి 11 వరకు జిల్లాల



అనుబంధ విభాగాల సమా వేశాలు నిర్వహించాలని కోరారు. 4న నాగర్ కర్నూలు, 5న మహబూబ్నగర్, 6న నారాయణ పేట, 7న గద్వాల, 8న వనపర్తి, 9న వికారాబాద్, 10న రంగా రెడ్డి, 11న నల్గొండ జిల్లా అను బంధ విభాగాల సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశాల్లో అన్ని విభాగాల కమిటీలు పాల్గొనాలని పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకుల సమన్వయంతో నిర్వహించాలని కోరారు.

# హలో బీసీ చలో ఢిల్లీ జయప్రదం చేయాలి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పంతం మధు యాదవ్

యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టనున్న హలో బిసి చలో ఢిల్లీని జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పంతం మధు యాదవ్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. కనివిని ఎరగని రీతిలో 29 రాష్ట్రాల నుంచి బీసీల దండు ముట్టడించి, బీసీల ఐక్యత చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఏడాది కాలంగా చేసిన పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లోని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకురావటం హర్షనీయమన్నారు. 42శాతం బిల్లు కేంద్రంలో ఆమోదం పొందితే అదే రోజు డిల్లీలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



# వ్యాపారంలో నష్టం రావడంతో యువకుడు ఆత్మహత్య

మొయినాబాద్, మార్చి29( ప్రజా జ్యోతి)

వ్యక్తిగత ఆర్థిక సమస్యలతో తీవ్ర మానసిక వేదనకు గురై క్షణికావేశంతో గడ్డి మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పది రోజుల పాటు దవఖానలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాటం చేసి ఓడిపోయి మృత్యువడిలో కన్ను మూసాడు. దీనితో కుటుంబంలో విషాదశాయలు అలుముకున్నాయి. ఈ హృదయ విధారకమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన మేకల కొమురయ్యకు ఏకైక సంతానం మేకల మధు(21)పండ్ల వ్యాపారం చేసేవాడు. పండ్ల వ్యాపారం చేస్తున్న క్రమంలో కొంత నష్టం జరగడంతో తీవ్ర మన స్థాపానికి గురైనాడు. అప్పు అయిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పు కోలేక, తోటి స్నేహితులకు చెప్పలేక తీవ్ర మనస్థాపం చెంది చావు ఒక్కటే కారణంగా మానసికంగా సిద్ధమై గత పది రోజుల క్రితం గడ్డి మందు తెచ్చుకుని సేవించాడు. గడ్డి మందు తాగిన విషయాన్ని తల్లిదండ్రులకు గాని, బంధువులకు గాని, స్నేహితులకు ఎవరికి చెప్పకుండ ఉండి మూడవ రోజు మూర్చపోయి బురుగులు నోటి నుంచి రావడంతో వెంటనే చికిత్స కోసం నగరంలోని దవఖానకు తీసు కెళ్లారు. గత పది రోజుల నుంచి దవఖానలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాటం చేశాడు. వైద్యులు అందించిన మెరుగైన వైద్యానికి శరీరం సహకరించకపోవడంతో ఆరోగ్యం పూర్తిగా క్షీణించి శనివారం మృత్యువు ఒడిలోనికి జారుకున్నాడు. కొమురయ్యకు ఏకైక కుమారుడు




ఉండటంతో కుటుంబ వంశాన్ని నిలబెట్టే వాడు పోయిండని తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగారు. తల్లిదండ్రుల రోధనలు మిన్నాంటాయి. తల్లిదండ్రుల రోధనలు చూసిన గ్రామస్తులు, బందువులు కంటతడి పెట్టారు. యువకున్ని కడసారి చేసేందుకు గ్రామస్తులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియలో పాల్గొని వీడ్కోలు పలికారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## ముదిరాజులను అవమానించిన గ్రామ పెద్దలు తీవ్రంగా ఖండించిన ముదిరాజ్ సంఘం సభ్యులు


ఘట్కేసర్, మార్చ్ 29 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం గ్రామ పెద్దలు మే నెలలో బొడ్రాయి పండగ నిర్వహిస్తున్నట్లు తీర్మానం చేశారని, దీనికి సంబంధించి మా కులస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై తీవ్ర అవమానంగా భావిస్తున్నామని సంఘ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఈ బొడ్రాయి పండగ నిర్వహించలేదని ఇలాంటి పెద్ద పండగపై అన్ని కులస్తులను పనిబాట్ల వాళ్ళని పిలిచి నిర్ణయం తీసుకోకుండా ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై ముదిరాజ్ కులస్తులు తీవ్రంగా ఖండిస్తున్నామని ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ బర్ల కిష్టయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ ప్రెసిడెంట్లు, కోశాధికారులు, సెక్రటరీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్దెమర్రి శ్రీవిష్ణు శివాలయంలో అన్నదానం

శామీర్ పేట్, మార్చి 29,(ప్రజాజ్యోతి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రిలోని అతి పురాతణమైన శ్రీ విష్ణు శివాలయంలో శనివారం సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయం చుట్టు ప్రదక్షణ లు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆద్రాస్ పల్లి గ్రామానికి చెందిన గ్యార జాహింగిర్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





కొడంగల్ మార్చ్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :

రాష్ట్ర ముఖ్య మంత్రి చేరుకున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్ పి గారు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు అనంతరం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి 45వ వార్షిక బ్రమోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణ కుంభం తో బాజా భజంత్రి లతో స్వాగతం పలికారు 45 వ వార్షిక బ్రాహ్మత్సవ ము సందర్భంగా స్వామి వారికీ శేష వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేసి అనంతరం వేద ఆశీర్వచనము స్వీకరిం చారు, ఆలయ అర్చకులు తిరుమల తిరుపతి స్వామి వారి శేష వస్త్రాలు ముఖ్య మంత్రికి బహుకరించారు, బ్రమోత్స వాలలో నాలుగవ రోజు యాగ శాలలో ఉత్సవ మూర్తులను దర్శించు కున్నారు బ్రాహ్మణ లచే ఆశీర్వాదం పొందారు, ఈ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి టెంపుల్ ఇ ఒ రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు .